

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 22 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :332 పేజీలు : 4 వెల : రూ 3-00


## ప్రమాణ స్వీకారం చేసిన నలుగురు నూతన ఎమ్మెల్సీలు






అమరావతి: గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన నలుగురు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు లేళ్ల అప్పిరెడ్డి, తోట త్రిమూర్తులు, మోషేన్‌రాజు, రమేష్ యాదవ్‌లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీలో సోమవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. ప్రొటెం చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం నూతన ఎమ్మెల్సీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు శ్రీ రంగనాథరాజు, అనిల్ కుమార్ యాదవ్, తానేటి వనిత, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు పాల్గొన్నారు. గవర్నర్ కోటా కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఇటీవల ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

ఎమ్మెల్సీల నేపథ్యం:

లేళ్ల అప్పిరెడ్డి: గుంటూరు జిల్లా అంకిరెడ్డిపాలేనికి చెందిన లేళ్ల అప్పిరెడ్డి సామాన్య రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. విద్యార్థి, యువజన, కార్మిక నేతగా ప్రజలకు దగ్గరయ్యారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాలం నుంచి అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీలో చేరి వైస్ జగన్ అడుగుజాడల్లో అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పార్టీ కేంద్ర కార్యాలయం పర్యవేక్షకుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

మోషేన్‌రాజు: పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన మోషేన్‌రాజు.. వైఎస్ జగన్ పార్టీని ప్రకటించిన మరుక్షణమే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. టీడీపీ ప్రభుత్వ నిర్బంధకాండలోనూ వైఎస్ జగన్‌తో కలిసి ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

తోట త్రిమూర్తులు: తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామం సమీపంలోని వెంకటాయపాలెంకు చెందిన తోట త్రిమూర్తులు మండపేట అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ సమన్వయకర్తగా ఉన్నారు. కాపులకు తగిన ప్రాధాన్యత ఇచ్చేందుకు ఆయనకు ఎమ్మెల్సీ స్థానం ఇచ్చారు.

రమేష్‌యాదవ్: కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన రాజగొల్ల రమేష్‌యాదవ్ ఉన్నత విద్యావంతుడు. విదేశీ విద్యా సంస్థలతో ఆయన మంచి సంబంధాలున్నాయి. ఆయన తండ్రి కూడా రాజకీయాల్లో కొనసాగారు.

## రికార్డు స్థాయిలో వ్యాక్సినేషన్

### సీఎం జగన్ అభినందనలు



తాడేపల్లి: కరోనా వైరస్ నివారణ చర్యలు, హెల్త్ నాడు-నేడుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వ్యాక్సిన్ వేసిన సిబ్బందికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు. వ్యాక్సిన్లు అందుబాటులో ఉంటే వేసే సమర్థత ఉందని నిరూపించారని పేర్కొన్నారు. పటిష్ట యంత్రాంగంతో రికార్డు స్థాయి వ్యాక్సినేషన్ సాధ్యమైందని సీఎం వైఎస్ జగన్ అన్నారు. సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ.. కొత్త వైద్య కళాశాలల పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని, కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బిల్డింగ్, నాన్ బిల్డింగ్ సర్వీసులపై అధికారులు సీఎం జగన్‌కు అధ్యయన వివరాలు తెలియజేశారు. ఆస్పత్రుల ఆవరణ కూడా అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, ఆస్పత్రుల నిర్వహణపై ఎస్‌ఓపీలను రూపొందించాలన్నారు. ప్రభుత్వాస్పత్రులు కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీ పడాలని, ఎక్కడా ప్రమాణాల విషయంలో వెనక్కి తగ్గకూడదని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఆస్పత్రుల్లో ఎమర్జెన్సీ ప్లాన్ కూడా సమర్థవంతంగా ఉండాలని, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ప్రొటోకాల్స్‌పై అధ్యయనం చేయాలన్నారు. అన్ని అంశాలు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, కోవిడ్ టాస్క్ ఫోర్స్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్‌లో ఆంధ్రప్రదేశ్ మరో రికార్డును సాధించింది. గతంలో ఒకేరోజు 6.32 లక్షల డోసులు టీకాలు వేసి దేశంలోనే రికార్డు సృష్టించగా ఆదివారం చేపట్టిన ప్రత్యేక వ్యాక్సిన్ డ్రైవ్ అంచనాలకు అందని రీతిలో విజయవంతమైంది. తాజాగా ఒక్కరోజే 13,59,300 మందికి టీకాలు వేశారు. దీంతో ఒకేరోజు ఎక్కువ సంఖ్యలో టీకాలు ఇవ్వడంలో ఏపీ తన రికార్డును తానే అధిగమించింది.

## కేటాయింపులకు లోబడే ప్రాజెక్టుల నిర్మాణం: మంత్రి అనిల్

తాడేపల్లి : కేటాయింపులకు లోబడే ఆంధ్రప్రదేశ్‌లో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏపీ ప్రాజెక్టులపై తెలంగాణ అభ్యంతరాలు సరికాదన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "కేటాయించిన నీటిని మాత్రమే వాడుకుంటున్నాం. తెలంగాణలో అనుమతులు లేకుండానే



ప్రాజెక్ట్‌లు చేపడుతున్నారు. తెలంగాణలో కల్వకుర్తి, నెట్టెంపాడు సామర్థ్యం పెంచుకున్నారు. రాజోలిబండ ప్రాజెక్ట్‌కి 4 టీఎంసీల కేటాయింపు ఉంది. ఏపీ ప్రయోజనాలు కాపాడటంలో సీఎం జగన్ ముందుంటారు. అలానే ఎక్కడా కేటాయింపులు మించి వెళ్లడం లేదు. 840 అడుగులకు లెవెల్ పడిపోతే ఏపీ చుక్కనీరు తీసుకునే అవకాశం లేదు. వంశధార ట్రిబ్యునల్ నుంచి నేరడి ప్రాజెక్ట్ కట్టేందుకు అనుమతి ఇచ్చింది. త్వరలో ప్రారంభిస్తాం. వైఎస్ జగన్ సీఎం అయ్యాక రెండు రాష్ట్రాలు కలిసుండాలి అని కోరుకున్నారు. ఒక అడుగు ముందుకు వేసి స్నేహ హస్తం అందించే మనిషి వైఎస్ జగన్. కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టులు సృష్టించబడ్డాయి. వాటి కెపాసిటీ పెంచుకునేందుకు మాత్రమే మేము ప్రయత్నం చేస్తున్నాంవవ అని అన్నారు.

## వ్యాక్సిన్ మిక్సింగ్‌తో ఫుల్ యాంటీబాడీలు : సౌమ్యా స్వామినాథన్





జెనీవా: మార్కెట్లో వేరువేరు కంపెనీల కోవిడ్ టీకాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు డోసులు ఒక కంపెనీ టీకా వేసుకుంటున్నారు. అయితే ఒకవేళ రెండు వేరువేరు కంపెనీల టీకాలను తీసుకుంటే ఎలా ఉంటుంది. వ్యాక్సిన్లను మిక్స్ చేయడం వల్ల ఎక్కువ సంఖ్యలో యాంటీబాడీలు ఉత్పత్తి అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ సైంటిస్టు సౌమ్యా స్వామినాథన్ తెలిపారు. వివిధ కొత్త వేరియంట్ల పట్ల కూడా టీకా మిక్సింగ్ పనిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. హెటిరోలోగస్ ప్రైమ్ బూస్ట్ కాన్సెప్ట్ వర్కౌట్ అయినట్లు ఆమె అభిప్రాయపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ ఆమె మరికొన్ని ఆసక్తికర విషయాలు చెప్పారు. ఇప్పటికే ఒక డోసు తీసుకుని, ఆ టీకాకు చెందిన రెండవ డోసు కోసం ఎదురుచూస్తున్న దేశాలు.. మరో కంపెనీ టీకా వేసుకునే సౌలభ్యం ఉంటుందని స్వామినాథన్ తెలిపారు. బ్రిటన్, స్పెయిన్, జర్మనీ దేశాల నుంచి వస్తున్న డేటా వ్యాక్సిన్ మిక్సింగ్‌పై ఆశలు రేపుతున్నట్లు ఆమె వెల్లడించారు. కానీ మిక్సింగ్ వల్ల ఎక్కువ శాతం సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు తేలింది. నొప్పి, జ్వరంతో పాటు ఇతర సైడ్ ఎఫెక్ట్స్ కొంత ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రైమ్ బూస్ట్ విధానం వల్ల రోగ నిరోధక వ్యవస్థ మరింత బలపడుతోందని, దీంతో అధిక స్థాయిలో యాంటీబాడీలు, తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతున్నాయని, అవి వైరస్‌ను చంపేస్తున్నాయన్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కొన్ని దేశాలు రెండు వేరువేరు డోసులను ఇస్తున్నారు. మలేషియాలో ఒక డోసు ఆస్ట్రాజెనికా టీకా, మరో డోసు ఫైజర్ టీకాను ఇస్తున్నారు. రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు వేగంగా వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నట్లు ఆ దేశ మంత్రి ఖైరీ జమాలుద్దీన్ తెలిపారు. అయితే కొత్త వేరియంట్లను ఎదుర్కొనేందుకు బూస్టర్ టీకా అవసరంపై ఇంకా ఎటువంటి సమాచారం లేదని ఆమె అన్నారు. ఇంకా అనేక దేశాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభంకాలేదని, ఇప్పుడే ఆ విషయాన్ని చెప్పలేమన్నారు. బ్రిటన్‌లో మాత్రం కోవిడ్ బూస్టర్ టీకాలను అందుబాటులోకి తెస్తున్నారు. శీతాకాలంలో వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు బూస్టర్ టీకాలను ఇవ్వనున్నట్లు మంత్రి మ్యాట్ హాన్‌కాక్ తెలిపారు. ఇంగ్లండ్‌లో ఏడు రకాల బూస్టర్ టీకాలను పరిశీలిస్తున్నారు. డెల్టా వేరియంట్ ప్రమాదకరమైన వేరియంట్‌గా మారే అవకాశాలు ఉన్నట్లు సౌమ్యా తెలిపారు.

## యోగాను సురక్షా కవచంగా మార్చుకోవాలి: ప్రధాని మోదీ పిలుపు

న్యూఢిల్లీ జూన్ 21 యోగాను సురక్షా కవచంగా మార్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. కరోనాపై ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా కరోనాపై పోరుజరుగుతున్న వేళ యోగా ఆశాకిరణంగా మారిందన్నారు. యోగా ద్వారా రోగ నిరోధక వ్యవస్థ పెరుగుతుందని, దీనిపై అధ్యయనాలు జరుగుతున్నాయని వెల్లడించారు. కరోనా నుంచి రక్షణకు శారీరక దృఢత్వం పెంచుకోవాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. యోగా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు. యోగా ద్వారా ప్రతి దేశం, సమాజం స్వస్థత పొందుతున్నాయని తెలిపారు. యోగాను ప్రమాణంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలోని ప్రతి మూలా లక్షలాది మంది యోగా సాధకులుగా మారారని ప్రధాని అన్నారు. యోగా ద్వారా మంచి ఆరోగ్యం సమకూరుతుందని, దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని మోదీ చెప్పారు. శారీరక, మానసిక దృఢత్వాన్ని యోగా పెంపొందిస్తుందని, అంతర చైతన్యం పెంపొందుతుందని వెల్లడించారు. కరోనా వేళ యోగా ఆశా కిరణంగా మారిందని పేర్కొన్నారు. ముందస్తు రక్షణ కవచంగా యోగా ఉపయోగపడుతుందని చెప్పారు. కరోనాతో భారత్ సహా పలుదేశాలు సంక్షోభంలో చిక్కుకున్నాయన్నారు. దీంతో రెండేండ్లుగా బహిరంగ కార్యక్రమాలు లేవని, భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సామూహిక కార్యక్రమాలు నిలిచిపోయాయని చెప్పారు. విపత్తు వేళ యోగా పట్ల ప్రజలు ఉత్సాహం కనబరుస్తున్నారని, 'వన్ వరల్డ్-వన్ హెల్త్' సాధనకు ఇది ఉపయుక్తమవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రపంచవ్యాప్తంగా సామాన్య ప్రజలకు కూడా యోగా యాప్ అందుబాటులోకి వచ్చిందని, ఆయా ప్రాంతాల భాషలకు అనుగుణంగా యాప్‌లు వచ్చాయన్నారు.

## బాధితురాలికి రూ.5లక్షల పరిహారం

### బాధితురాలిని పరామర్శించిన మంత్రులు సుచరిత, తానేటి వనిత

గుంటూరు: తాడేపల్లి పరిధిలోని సీతానగరంలో జరిగిన ప్రేమికులపై దాడి ఘటనలో గాయపడిని బాధితురాలిని గుంటూరు జీజీహెచ్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం బాధితురాలిని ఏపీ మంత్రులు సుచరిత, తానేటి వనిత పరామర్శించారు. బాధితురాలికి ధైర్యం చెప్పి.. త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు. బాధితురాలికి ప్రభుత్వం తరఫున 5 లక్షల రూపాయల పరిహారం అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా హోంమంత్రి సుచరిత మాట్లాడుతూ.. "కృష్ణా తీరంలో జరిగిన ఘటన హేయమైన చర్య. నిందితులను పట్టుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాం. తప్పు చేసినవారు ఎవరైనా సరే కఠినంగా శిక్షిస్తాం. ఇప్పటికే నాలుగు పోలీసు బృందాలను నియమించాం. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చర్యలు



తీసుకుంటాం. 15 లక్షల మంది ఇప్పటివరకు దిశ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్నారు. త్వరితగతిన దర్యాప్తు జరిగేలా భవిష్యత్‌లో మరిన్ని చర్యలు తీసుకుంటాం. మూడు చోట్ల ఫోరెన్సిక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం.. ఇప్పటికే ఈ ల్యాబుల్లో సిబ్బందిని నియామిస్తున్నాం. ఇలాంటివి జరగకుండా నిఘా, భద్రత ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యేకంగా ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. అనంతరం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. "సీతానగరం ఘటన దురదృష్టకరం. బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ. 5లక్షల పరిహారం.. క్షమ్మ,శిశు సంక్షేమశాఖ నుంచి మరో రూ. 50వేలు అందజేస్తాం. ఇద్దరు వ్యక్తులు నేరానికి పాల్పడినట్టు ప్రాథమికంగా తేలింది. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా దర్యాప్తు జరుగుతోంది అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### మానసిక ఆరోగ్యానికి యోగా ఉత్తమ మార్గం:వెంకయ్య



న్యూఢిల్లీ జూన్ 21 ఏడో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. రాజకీయ ప్రముఖుల నుంచి సాధారణ ప్రజల వరకు, అమెరికా నుంచి లఢక్ వరకు ప్రతిఒక్కరు ఆసనాలు వేస్తూ యోగా ప్రాముఖ్యతను చాటి చెబుతున్నారు. యోగా దినోత్సవం సందర్భంగా అమెరికాలోని టైమ్స్ స్క్వేర్‌లో జరిగిన కార్యక్రమంలో మూడు వేలమందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, న్యూయార్క్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లఢక్‌లోని పాంగాంగ్ టీఎస్‌ఓ సరస్సు వద్ద ఇండో టిబెటన్ బార్డర్ పోలీసు (ఐటీబీపీ)లు యోగాసనాలు వేశారు. అదేవిధంగా అరుణాచల్‌ప్రదేశ్‌లోని తోథిపూర్‌లో ఉన్న యానిమల్ ట్రైనింగ్ స్కూల్ (ఏటీఎస్)లో గుర్రాలపై ఐటీబీపీ సైనికులు ఆసనాలు వేశారు. ఇక లఢక్‌లోని 18 వేల అడుగుల ఎత్తయిన పర్వత శ్రేణిపై ఐటీబీపీ సైనికులు యోగా కార్యక్రమం నిర్వహించారు. గల్వాన్‌లో, లఢక్‌లో 15 వేల అడుగుల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు ఔట్‌పోస్టు వద్ద సైనికులు యోగా సాధన చేశారు. హరిద్వార్‌లోని నిరమాయం యోగ్‌గ్రామ్‌లో యోగా గురువు బాబా రామ్ దేవ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ యోగాసనాలు వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వంపై బురద జల్లడమే ఏబీఎన్ పని: పేర్నినాని

అమరావతి : ఏపీలో నిన్న ఒక్కరోజే 13.74 లక్షల మందికిపైగా వ్యాక్సిన్ వేశామని మంత్రి పేర్నినాని తెలిపారు. ఏపీ ప్రభుత్వ పనితీరు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఇతర రాష్ట్రాలు తమ అధికారులను సంప్రదిస్తున్నాయన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " కోవిడ్ నుంచి బయటపడేందుకు వ్యాక్సిన్ ఒక్కటే మార్గం. కేంద్రం ఎన్ని వ్యాక్సిన్లు పంపినా వేసే సామర్థ్యం ఏపీకి ఉంది. ఎలక్ట్రికల్ బస్సుల టెండర్లపై ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. నిబంధనల ప్రకారమే టెండర్ కండిషన్స్ పెట్టాం. ప్రభుత్వంపై బురద జల్లడమే ఎజెండాగా ఏబీఎన్ పనిచేస్తోంది" అని అన్నారు.



# సంపాదకీయం

మంగళవారం 22 జూన్ 2021

## మోడీ గ్రాఫ్ తగ్గుతోందా...

కరోనా రెండో విడత ఉధృతిని నియంత్రించలేక భారత దేశం ఎంతగా అప్రదిష్ట పాలైనదీ అందరికీ తెలిసిందే. అనేక దేశాలు తమ దేశంలోకి భారత పౌరులు రాకుండా నిషేధాన్ని అమలు చేశాయి. గత సంవత్సరం కరోనాను సమర్ధంగా నిరోధించినందుకు భారత్ ను ప్రపంచదేశాలు ప్రశంసలతో ముంచెత్తాయి. ప్రత్యేకించి ప్రధాని మోదీ కీర్తి కిరీటంలో బోలెడన్ని పొగడ్తలు జమ అయ్యాయి. కానీ అదృష్టం తిరగబడింది. ఈ ఏడాది సెకండ్ వేవ్ లో అంతగానూ దేశం అపఖ్యాతి పాలైంది. నరేంద్రమోదీ నవ్వుల పాలయ్యారు. అయినా ఇంకా మోదీ ప్రభ పూర్తిగా మసకబారలేదంటోంది అమెరికాకు డేటా ఇంటిలిజెన్స్ సంస్థ మార్నింగ్ కన్సల్ట్. ప్రపంచ స్థాయిలో పాపులర్ లీడర్లలో ఇంకా ఆయనదే అగ్రస్థానం అంటూ తేల్చి చెప్పింది. దౌత్య, రాజకీయ వర్గాలు చాలా వరకూ ప్రామాణికంగా తీసుకునే ఈ సర్వే భారతీయ జనతాపార్టీలో సంతోషం నింపుతోంది. అదే సమయంలో రెండేళ్లలో పాపులారిటీ తీవ్రంగా పడిపోయిన వాస్తవాన్ని సైతం అదే కన్సల్టెన్సీ అంకెలతో సహా వెల్లడించడం కమలం పార్టీకి కలవరం పుట్టిస్తోంది.సమయాన్ని , సందర్భాన్ని బట్టి ప్రపంచంలో నాయకత్వ శైలులు, ప్రజాదరణ వంటి అంశాలపై మార్నింగ్ కన్సల్ట్ సంస్థ ట్రాకింగ్ సర్వేలు నిర్వహిస్తూ ఉంటుంది. శాంపిల్ నమూనా చాలా తక్కువగా ఉంటుంది. అయితే పాక్షికతకు తావులేని సాధికారికమైన శాంపుల్ ను తెప్పించుకుంటుంది. దానివల్ల ఈ సంస్థ వెల్లడించే వివరాలకు విశ్వసనీయత ఎక్కువ. తాజాగా జరిపిన సమాచార విశ్లేషణల్లో భారత ప్రధాని నరేంద్రమోదీకి అంతర్జాతీయంగా ప్రముఖ నాయకుల్లో అత్యంత ప్రజాదరణ ఉందని తేలింది. దేశంలోని ప్రజల్లో 66 శాతం మంది ఇంకా ఆయనంటే మక్కువ చూపుతున్నారని , సమర్థునిగా పేర్కొంటున్నారనేది సంస్థ అంచనా. ఇదే సర్వేలో అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ వంటి పదమూడు దేశాల అగ్రనాయకులు మోదీ కంటే వెనకబడి ఉన్నారు. ఈ సమాచారం బీజేపీ క్యాడర్ లో ఉత్సాహం నింపే అంశమే. అయితే ఇది అంతర్జాతీయ పరిస్థితుల ఆధారంగా జరిపే సర్వే మాత్రమే అనే భావన కూడా ఉంది. దేశీయంగా ఉండే ప్రజల మనోభావాలకు అద్దం పట్టదని , మేధో వర్గాల నుంచి సమాచార సేకరణ జరుగుతుందనే విమర్శ కూడా ఉంది.గ్లోబల్ లీడర్ అప్రూవల్ రేటింగ్ లో నరేంద్ర మోదీ మంచి మార్కులు కొట్టేశారని ఆనందించి , సంబరాలు చేసుకునేందుకు వీలు లేకుండా అదే సంస్థ కొన్ని ప్రమాద సంకేతాలనూ అందించింది. 2019 ఆగస్టులో మోదీ 82 పాయింట్లతో మిగిలిన అంతర్జాతీయ నేతలెవరికీ అందనంత దూరంలో ఉన్నారు. ఆ సమయంలో దేశంలోనే కీలకమైన పరిణామం చోటు చేసుకుంది. జమ్ము కశ్మీర్ కు సంబంధించి ఆర్టికల్ 370 ని పార్లమెంటు రద్దు చేసింది. ప్రజలు సెంటిమెంట్ గా ఫీలయ్యే అంశం జమ్ముకశ్మీర్. బీజేపీ అజెండాలోనూ అతి కీలకం. అప్పటికి మోడీ రెండో సారి అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలే అయ్యింది. మొత్తం పాజిటివ్ కారణాలన్నీ కలిపి ప్రధాని ఇమేజ్ ను పతాక స్థాయికి చేర్చాయి. అప్పట్లో అభిప్రాయాలు సేకరించిన వారిలో కేవలం 11 శాతం మంది మాత్రమే మోదీని వ్యతిరేకించారు. అంతకు దాదాపు ఎనిమిది రెట్ల మంది ఆయనకు మద్దతుగా నిలిచారు. అప్పటి ఆదరణతో పోలిస్తే ప్రస్తుతం 66శాతం మంది మోడీ సమర్థతపై నమ్మకం తో ఉండగా 28శాతం వ్యతిరేకత కనబరచడం విశేషం.మూడు, నాలుగు శాతం ఓటింగ్ తేడా వస్తే అధికారం తలకిందులయ్యే దేశం మనది. బీజేపీ పార్టీపరంగా దేశవ్యాప్తంగా అత్యధిక ఓట్లు 2019లో తెచ్చుకోగలిగింది. 300 పైచిలుకు సీట్లతో సొంతంగా మెజార్టీ సాధించింది. అయినా దేశంలో ఓట్ల శాతాన్ని పోల్చుకుంటే 35శాతం లోపుగానే ఆపార్టీకి దక్కాయి. భిన్న కూటములు, వైరుధ్యాలు, ప్రతిపక్షాల బలహీనత కలిసి వచ్చి సునాయాసంగా విజయం వచ్చి పడింది. నరేంద్ర మోదీ నాయకత్వానికి, బీజేపీకి ప్రత్యామ్నాయం ప్రజలకు కనిపించలేదు. ప్రస్తుతం విపక్షాలు ఏదో ఒక కూటమి కట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే తమ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ప్రాంతీయ పార్టీల నాయకుల్లో భయం మొదలైంది. ఈ నేపథ్యంలోనే ప్రజల్లో మోదీ ప్రతిష్ట కూడా దిగజారడం మొదలైంది. అందువల్లనే మార్నింగ్ కన్సల్ట్ సంస్థ ఇచ్చిన రేటింగ గ్రాఫ్ బీజేపీని పూర్తిగా సంతృప్తి పరచలేకపోతోంది. ఆదరణ తగ్గుతోంది. గ్రాఫ్ తీవ్రంగా పడిపోతోందనే సంకేతాలను రాజకీయ ఇంటిలిజెన్స్ ఆధారంగా క్రోడీకరించి మరీ నిగ్గు తేల్చింది. ప్రభుత్వం ముందు పాజిటివ్ అంశాలు కనిపించడం లేదు. ఎన్నికల గడువు మరో మూడేళ్లుంది. పూర్తిగా మోదీనే నమ్ముకుని బీజేపీ ముందుకు వెళ్తుతోంది. ఆయనకు పాపులారిటీ ఇంకా తగ్గితే ఎన్నికల గండం గట్టెక్కడం కష్టమేనని అంతర్గతంగా కమలనాథులు సైతం అంగీకరిస్తున్నారు.

# కడపలో టిప్పు రాజకీయాలు


కడప, జూన్ 21, (న్యూస్ పల్స్)ఎక్కడి మైసూరు రాజు టిప్పు సుల్తాన్. ఎక్కడి వివాదం, ఇపుడు కోరి ఆ రాజకీయ బురద అంటించుకోవడం అంటే వింతే మరి. కర్నాటకలో టిప్పు సుల్తాన్ మీద వివాదాలు ఉన్నాయి. ఆయన దీపావళి వేళ కొంతమంది అయ్యర్ల మీద దాడులు చేసి చంపాడని చెబుతారు. అయితే టిప్పు సుల్తాన్ కి మైసూర్ బెబ్బులి అని పేరు ఉంది. ఆయన బ్రిటిష్ వారి మీద తిరుగుబాటు చేసిన భారతీయ రాజుగానూ చరిత్రలో ఉంది. ఏది ఎలా ఉన్నా ఆయన మీద వివాదాలు అయితే చాలానే ఉన్నాయి. ఆయన పుట్టిన రోజుని చేయడానికి గత కన్నడ ప్రభుత్వ పాలకులు ప్రయత్నాలు చేసినపుడు బీజేపీ వ్యతిరేకించింది. ఇపుడు ఆ టిప్పు సుల్తాన్ ని ఏకంగా కడపకు తీసుకువచ్చారు. వైసీపీ నేతలే ఆయనకు నీరాజనాలు అర్పించడం మరో పొలిటికల్ ట్విస్ట్.ఏకంగా జగన్ సొంత ఇలాకా కడప జిల్లాలోని పొద్దుటూరులో టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి భూమి పూజ చేశారు. టిప్పు సుల్తాన్ ని గొప్ప దేశ భక్తుడిగా ఆయన అభివర్ణించారు. స్థానిక ముస్లిం సంఘాలు టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేస్తే వైసీపీ మద్దతు ఇచ్చింది. పైగా టిప్పుని కీర్తిస్తోంది. సరిగ్గా ఇక్కడే బీజేపీకి మండుకొస్తోంది. పైగా భలే చాన్స్ కూడా వచ్చిందని కమలం పార్టీ సై అంటోంది. కడప జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ముస్లిమ్స్ ఉన్నారు. పైగా వైసీపీకి మైనారిటీల మద్దతు ఉంది. కానీ ఇపుడు టిప్పుని నెత్తికెత్తుకోవడంతో అనవసరమైన రగడను కోరి తెచ్చుకుంటున్నారా అన్నదే సొంత పార్టీలోనూ చర్చగా ఉంది.ఇంతకీ టిప్పు సుల్తాన్ కి కడపకు సంబంధం ఏంటి అంటే చరిత్రలో ఒక లింక్ ఉంది. టిప్పు సుల్తాన్ ని కన్న తల్లిది ఫాతిమాది కడప జిల్లావే. ఆమె కడప కోట గవర్నర్ నవాబ్ మొయినుద్దీన్ కుమార్తె. దాంతో ఇపుడు ఆ లింక్ ని అడ్డం పెట్టుకుని టిప్పు విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ముస్లిం వర్గాలు ఉబలాటపడితే వైసీపీ అండగా నిలబడింది. దీని మీద బీజేపీ గుర్రు మంటోంది. ఆ పార్టీ ఏపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు అయితే ఇది మంచి పద్ధతి కాదు అంటూ హెచ్చరించారు. టిప్పు సుల్తాన్ బదులుగా ఎందరో ముస్లిం నేతలు దేశం కోసం పోరాడిన వారు ఉన్నారు. వారి విగ్రహాలను పెట్టుకోండి అంటూ బీజేపీ నేతలు అంటున్నారు. టిప్పు సుల్తాన్ హిందూ వ్యతిరేకి అన్నది బీజేపీ నేతల మాటగా ఉంది. మొత్తానికి అనంతపురం జిల్లాకు చెందిన బీజేపీ నేత విష్ణు వర్ధన్ రెడ్డి కూడా రంగ ప్రవేశం చేయడంతో ఇది పెద్ద వివాదంగా మారనుంది అంటున్నారు.ఇప్పటికే జగన్ మీద హిందూ వ్యతిరేక ముద్ర వేయడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. చాన్స్ దొరికితే చాలు జగన్ చర్చి అంటూ మాటల తూటాలు పేలుస్తారు. ఇక హిందువుల దేవాలయాలలో విగ్రహాలు వరసగా కూలగొట్టడం అన్నది కొన్నాళ్ల క్రితం వరకూ జరిగింది. ఆ మీదట అంతర్వేదిలో రథం దగ్ధం అవడం కూడా జగన్ సర్కార్ కి ఒక మచ్చగా మిగిలింది. రామతీర్థంలో కోదండ రాముడి శిరస్సు ఖండించి దుండగులు చేసిన అకృత్యం కూడా జగన్ సర్కార్ పరువు తీసింది. ఇలా హిందువుల మనోభావాలు కొంత వరకూ గాయపడినా వాటిలో వైసీపీ ప్రమేయం నేరురాఎంతో తేలనందువల్ల గమ్మున ఉన్నారు. ఇపుడు టిప్పు సుల్తాన్ ని తెచ్చి నెత్తిన పెట్టుకుంటే వైసీపీ టొపారం లేచిపోయే విధంగానే రాజకీయ రచ్చ సాగుతుంది అంటున్నారు. మరి వైసీపీ నేతలు కొందరి అతి ఉత్సాహం వల్ల అటు ముస్లింలు, ఇటు హిందువుల మధ్యన పోరాట కధ సాగితే మాత్రం అంతిమంగా వైసీపీకే ముప్పు అవుతుంది అంటున్నారు

# కబ్జాలకు కులం రంగా...

విశాఖపట్టణం, జూన్ 21, (న్యూస్ పల్స్)తప్పు ఎవరు చేసినా తప్పే. నేరం ఎవరు చేసినా నేరస్థడే అవుతాడు. కానీ మధ్యలో కుల సంఘాల పెద్దలు వచ్చి తీర్పులు ఇవ్వడం, తమ వాడు కాబట్టే మంచి వాడే అని సర్టిఫికెట్లు ఇవ్వడమేంటన్నదే విశాఖలో ఇపుడు వాడి వేడి చర్చ. విశాఖ టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాస్ భూములు ఆక్రమించుకున్నాడని రెవిన్యూ అధికారులు రంగ ప్రవేశం చేసి వాటిని కూల్చేశారు. దీని మీద వైసీపీ, టీడీపీ నేతల మధ్య రాజకీయల మంటలు పెద్ద ఎత్తున రాజుకున్నాయి. అటు వైసీపీ, ఇటు టీడీపీ నాయకుల మధ్యన మాటల తూటాలూ పేలాయి. అంత వరకూ సరేననుకున్న మధ్యలో కుల సంఘాలు రంగప్రవేశం చేసి పల్లా ఊసెత్తితే ఇంతే సంగతులు అంటూ హెచ్చరించడవే విడ్డూరంగా ఉందని అంటున్నారు.విశాఖలో యాదవులు ప్రశాంతంగా బతుకుతున్నారు. అటువంటి వారి జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని ఉత్తరాంధ్రా యాదవుల సంఘం నాయకులు తాజాగా ప్రెస్ మీట్ పెట్టి మరీ వైసీపీ సర్కార్ పెద్దలను హెచ్చరిస్తున్నారు. పల్లా శ్రీనివాస్ మంచి వ్యక్తి అని, కబ్జాలకు పాల్పడలేదని, అటువంటి ఆయనను ఆక్రమణల పేరిట వేధిస్తే చూస్తూ ఊరుకునేది లేదని కూడా యాదవ సంఘం నాయకులు అంటున్నారు. వైసీపీ యాదవులను టార్గెట్ చేస్తోందని కూడా వారు చెబుతూండడం విశేషం.సరే కులం ప్రసక్తి వచ్చింది కాబట్టి ఒక్క మాట ఇక్కడ చెప్పుకోవాలి. విశాఖ నగర పాలక సంస్థ మేయర్ ఎవరు, యాదవ మహిళకే కదా వైసీపీ ఈ ఉన్నతమైన స్థానం ఇచ్చింది అని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. అదే విధంగా విశాఖలో శ్రీక్రిష్ణుడి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించడానికి, పర్యాటక క్షేత్రంగా మార్చడానికి వైసీపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాగే వారికి ఎక్కువగా రాజకీయ ప్రాధ్యాన్యతను ఇవ్వడానికీ చూస్తోంది. అన్నీ అనుకూలిస్తే ఆ సామాజికవర్గం నుంచి భవిష్యత్తులో ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా అయ్యే అవకాశం ఉంది అని వైసీపీ నేతలు చెబుతున్నారు. తాము ఎక్కడా యాదవులను తక్కువ చేసి చూడడంలేదని, అయినా కబ్జా వ్యవహారాన్ని తీసుకువచ్చి కులం రంగు పూయడమేంటని కూడా వారు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ భూములు తీసుకుంటే ఎవరినైనా ఉపేక్షించమని మంత్రి అవంతి శ్రీనివాస్ స్పష్టంగా చెబుతున్నారు.

తమకు కులం, మతం, సొంత పార్టీ అన్నవి లేవని కూడా వైసీపీ నేతలు అంటున్నారు. పల్లా శ్రీనివాస్ భూములను కబ్జా చేయకపోతే కోర్టులు ఉన్నాయి. అక్కడ ఆయనకు తప్పకుండా న్యాయం జరుగుతుంది కదా అని కూడా అంటున్నారు. కానీ కుల సంఘాలను మధ్యలో తీసుకురావడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కులాలను మతాలను చూడకూడదని తప్పు జరిగిందా లేదా అన్నదే చూడాలని అంటున్నారు. ఇదిలా ఉంటే గత రెండేళ్లలో వైసీపీ విశాఖలో అనేక మంది నాయకుల భూముల మీద దాడులు చేసింది. మరి వారంతా తన కుల సంఘాల మద్దతుని తీసుకోలేదని కూడా గుర్తు చేస్తున్నారు. వైసీపీకి అన్ని కులాలు సమానమేనని, తమ నుంచి ఒక సామజిక వర్గాన్ని దూరం చేయడానికి టీడీపీ ఆడుతున్న రాజకీయం ఇదని కూడా వైసీపీ నేతలు అంటున్నారు. మొత్తానికి పల్లాను అంటే ఒక కులం వారు గుస్సా అవుతున్నారా, లేక టీడీపీలో ఉన్న పల్లా సామాజిక వర్గ టీడీపీ నేతలు ఆగ్రహిస్తున్నారా అన్నదే వైసీపీ ప్రశ్నట.

# రఘురామ సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారా



ఏలూరు, జూన్ 21, (న్యూస్ పల్స్)రఘురామ కృష్ణంరాజు తొలిసారి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. అయితే తొలిసారి తాను గెలిచిన పార్టీతో వైరాన్ని కొని తెచ్చుకున్నారు. ఇది రఘురామ కృష్ణంరాజు రాజకీయ భవిష్యత్ కు ఇబ్బందిగా మారే అవకాశాలున్నాయి. రఘురామ కృష్ణంరాజు ను మరో మూడేళ్ల పాటు రాజకీయ పార్టీలు పట్టించుకుంటాయి. విపక్షాలకు ఆయన వరంగా దొరకడంతో ఆయనకు ఈ మూడేళ్లు అండగా నిలుస్తాయి. ఆ తర్వాత రఘురామ కృష్ణంరాజు వైపు చూడను కూడా చూడవు.రఘురామ కృష్ణంరాజు నర్సాపురం పార్లమెంటు నుంచి మరోసారి గెలిచే అవకాశాలు తక్కువ. అక్కడ క్షత్రియ సామాజికవర్గం సయితం ఆయన చేసిన అల్లరి, చిల్లర చేష్టలను చూసి విసిగిపోయింది. పార్టీ అధినాయకత్వంతో సఖ్యతగా మెలగాల్సిన రఘురామ కృష్ణంరాజు కావాలని విభేదాలు తెచ్చుకున్నారన్న టాక్ ఆ సామాజికవర్గం నుంచే బలంగా విన్పిస్తుంది. ఇక ఆయన వ్యవహార శైలిని దగ్గరగా పరిశీలించిన వారు ఎవరైనా తమ పార్టీలో చేర్చుకునే సాహసం చేయరు.రఘురామ కృష్ణంరాజుకు ఇగో ఎక్కువ. తనను ప్రత్యేకంగా ప్రతి ఫ్రేమ్ లో చూడాలన్నది ఆయన కోరిక. పార్లమెంటు సభ్యుల విషయంలో ఏ పార్టీలోనూ అది సాధ్యం కాదు. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో ఎంపీలకు ప్రాధాన్యత తక్కువగానే ఉంటుంది. ఈ పరిస్థితుల్లో రఘురామ కృష్ణంరాజు మెంటాలిటీ తెలిసిన ఏ రాజకీయ పార్టీ ఆయనను దగ్గరకు తీసుకోదన్నది వాస్తవం. ప్రస్తుతం టీడీపీ, బీజేపీ వంటి పార్టీలు రఘురామ కృష్ణంరాజుకు మద్దతిస్తున్నా అది కొంత కాలం వరకే.ఎన్నికల సమయానికి వచ్చేసరికి రఘురామ కృష్ణంరాజుకు అన్ని పార్టీలు హ్యాండ్ ఇవ్వకతప్పదన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. ఆయనను తెచ్చుకుని పెట్టుకుంటే కొరివితో తలగోక్కున్నట్లేనన్న అభిప్రాయం రాజకీయ పార్టీల నుంచే విన్పిస్తుంది. నిలకడలేనితనం, దూకుడు మనస్తత్వం, తానే గొప్ప అన్న ధీమా పాలిటిక్స్ లో పనికి రావు. అనర్హత వేటు పడక పోతే రఘురామ కృష్ణంరాజును మరో మూడేళ్ల పాటు విపక్షాలు అండగా నిలుస్తాయి. తర్వాత పక్కన పెట్టడం ఖాయం. అనేక మంది నేతలు ఇలా తమ రాజకీయ జీవితం నుంచి నిష్క్రమించిన సందర్భాలు ఉన్నాయి.

# కరోనా నుంచి కోలుకున్న తర్వాత ఇన్ఫెక్షనా.. స్వైన్ ఫ్లూ కావచ్చు!




ముంబై: కరోనా నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ కనీసం 90 రోజుల వరకైతే దాని బారిన పడే అవకాశాలు చాలా చాలా తక్కువ అని డాక్టర్లు చెబుతూనే ఉన్నారు. ఒకసారి కరోనా వచ్చి వెళ్లిన తర్వాత శరీరంలోని యాంటీ బాడీలు మరోసారి వైరస్ బారిన పడకుండా కాపడతాయి. అయితే కరోనా నుంచి కోలుకున్న కొద్ది రోజులకే మీకు మరోసారి ఇన్ఫెక్షన్ సోకిందా.. అయితే అది స్వైన్ ఫ్లూ కావచ్చని అంటున్నారు డాక్టర్లు. స్వైన్ ఫ్లూ, కరోనా లక్షణాలు ఒకేలా ఉండటం వల్ల దీనిని గుర్తించడం కూడా కష్టమవుతోందని వాళ్లు చెప్పారు.ఒకవేళ కొవిడ్ చికిత్సకు స్పందించకపోతే వెంటనే స్వైన్ ఫ్లూ టెస్ట్ చేయించాలనీ సూచిస్తున్నారు. దీనికి ఓ బలమైన కారణమే ఉంది. ముంబైలో ఇలాగే ఓ వ్యక్తి ఈ మధ్యే కొవిడ్ నుంచి కోలుకున్నాడు. అయితే తర్వాత కొన్ని రోజులకే ఇన్ఫెక్షన్ సోకింది. జలుబు, జ్వరం, తలనొప్పి వంటి కరోనా లక్షణాలే కనిపించాయి. అయితే ఆ మధ్యే తాను కొవిడ్ నుంచి కోలుకున్నానని చెప్పడంతో డాక్టర్లు స్వైన్ ఫ్లూ టెస్ట్ చేయించారు. పరీక్షల్లో అతనికి హెచ్1ఎన్1 సోకినట్లు తేలింది.మరో వ్యక్తికి హెచ్3ఎన్2 సోకినట్లు గుర్తించారు. ఇది కూడా ఇన్‌ఫ్లుయెంజా ఎ సబ్‌టైప్. ఈ కేసులను పరిశీలించిన తర్వాతే డాక్టర్ వసంత్ కీలకమైన సూచనలు చేశారు. అన్నింటినీ కొవిడ్‌లాగే చూడొద్దని, ఇతర వైరస్‌లు కూడా వ్యాప్తి చెందుతున్నట్లు డాక్టర్లు గమనించాలని చెప్పారు. కొవిడ్ చికిత్సకు స్పందించకపోతే వెంటనే స్వైన్ ఫ్లూ టెస్ట్ చేయించాలని సూచించారు.అటు బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులు కూడా ఈ ఏడాది ముంబైలో రెండు హెచ్1ఎన్1 కేసులు నమోదైనట్లు చెప్పారు. ముంబైలో గత కొన్నేళ్లుగా భారీ సంఖ్యలో హెచ్1ఎన్1 కేసులు నమోదవుతున్నాయి. గతేడాది 44 కేసులు, 2019లో 451 కేసులు ముంబైలో నమోదయ్యాయి. హెచ్1ఎన్1, కొవిడ్ 19 రెండూ శ్వాసకోశ సంబంధిత వ్యాధులే అని, అందువల్ల సరైన రోగ నిర్ధారణ అనేది ముఖ్యమని అంటు వ్యాధుల నిపుణులు డాక్టర్ ఓం శ్రీవాస్తవ అన్నారు. రెండు వ్యాధుల మధ్య పోలికలు ఉన్నా.. అవి వృద్ధి చెందే తీరు, వ్యాపించే తీరులో తేడాలు ఉంటాయని చెప్పారు.

# టీడీపీలోకి కన్నా..

గుంటూరు, జూన్ 21, (న్యూస్ పల్స్)కన్నా లక్ష్మీనారాయణ భారతీయ జనతా పార్టీలో కంఫర్ట్ గా లేరు. ఆయనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తప్పించిన తర్వాత ప్రాధాన్యత కొరవడింది. పార్టీలో ఎటువంటి కీలక పదవులు లభించకపోగా, భవిష్యత్ లో కూడా బీజేపీ లో ఎటువంటి అవకాశాలు లేవు. కేంద్ర స్థాయిలోప దవులు కూడా దక్కే అవకాశం లేదు. మోదీ ప్రభుత్వంపై కూడా అసంతృప్తి బాగా పెరగింది. దీంతో కన్నా లక్ష్మీనారాయణ బీజేపీని వీడేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు.కన్నా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో సీనియర్ నేత. ఆయనకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంత్రి పదవి గ్యారంటీ. గుంటూరు జిల్లా నుంచి కాపు సామాజిక వర్గం నేతగా కన్నా లక్ష్మీనారాయణ రాజకీయంగా ఎదిగారనడంలో సందేహం లేదు. అయితే 2019 ఎన్నికలకు ముందు కన్నా లక్ష్మీనారాయణ వైసీపీలోకి రావాలనుకున్నారు. అంతా సిద్ధం చేసుకున్న తరుణంలో బీజేపీ ఇచ్చిన ఆఫర్ కు తలొగ్గి ఆయన ఆ పార్టీలో చేరిపోయి అధ్యక్షుడిగా మారారు.బీజేపీలో ఉన్న ప్పటి నుంచి కన్నా లక్ష్మీనారాయణ వైసీపీ?ని టార్గెట్ చేసుకున్నారు. దీంతో పాటు జగన్ సీనియర్ నేతలకు పెద్దగా అవకాశాలు ఇవ్వడం లేదు. దీంతో కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరడం మంచిదన్న భావనలో ఉన్నారు. నిజానికి బీజేపీలో ఉండి టీడీపీ, బీజేపీ, జనసేన అలయన్స్ ఏర్పాటయితే తాను పోటీకి దిగవచ్చని ఆయన భావించారు. కానీ పార్టీ పెద్దలు టీడీపీతో జట్టు కట్టేందుకు అంగీకరించడం లేదు.దీంతో కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. టీడీపీలో అయితే ఖచ్చితంగా తనకు ప్రయారిటీ లభిస్తుందని ఆయన భావిస్తున్నారు. అధికారంలోకి వస్తే మంత్రి పదవితో పాటు తనకు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధాన్యత దక్కుతుందన్న యోచనలో ఉన్నారు. కాపు సామాజికవర్గం నుంచి బలమైన నేత రావడం చంద్రబాబుకు కూడా ప్లస్ పాయింటే. అందుకే కన్నా లక్ష్మీనారాయణ టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.



# జీబా వ్యవసాయానికి 5.5 కోట్లు

ఏలూరు, జూన్ 21, (న్యూస్ పల్స్)వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా 'జీబా' వ్యవసాయ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నీరు, ఎరువులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా పెట్టుబడులు తగ్గి, దిగుబడులు పెరిగే ఈ విధానాన్ని రాష్ట్రంలో 50వేల ఎకరాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈమేరకు 5.5 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. జీబా అంటే మొక్కజొన్న గంజి నుంచి తయారుచేసిన ప్రత్యేక సూపర్ అబ్జార్బెంట్ పాలిమర్. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న డైపర్ తరహాలో నీటిని పీల్చుకునే గుణాన్ని ఇది కలిగి ఉంటుంది. గుళిక మాదిరిగా ఉండే ఈ పాలిమర్ తన బరువుకన్నా దాదాపు 400 రెట్ల నీటిని పీల్చుకుని నిల్వ ఉంచుకోగలదు. ఆ నీటిని నెమ్మదిగా విడుదల చేస్తూ ఒక దశలో భూమిలో కలిసిపోతుంది. జీబా గుళికలను ఎరువులతో కలిపి విత్తనాలు జల్లే సమయంలో విత్తనం కింద 100 మిల్లీమీటర్ల చిన్న గోయి తీసి పెడతారు. హెక్టారుకు 4 నుంచి 8 కేజీల వరకూ ఇది అవసరం అవుతుంది. మొక్క కింద వేర్ల వద్ద ఈ గుళికలు ఉండటం వల్ల మొక్కకు అవసరమైన నీటిని, పోషకాలను నెమ్మదిగా విడుదల చేస్తుంది. దీనివల్ల నీరు, పోషకాలు నేరుగా మొక్కకు అంది ఎదుగుదల బాగుంటుంది. ఐదు నెలల వరకూ ఈ గుళికలు తమ పని చేస్తాయి. తరువాత ఇవి మట్టిలో కలిసిపోతాయి. నీరు, ఎరువులను తగు మాత్రంగా ఉపయోగించడం వల్ల ఆమేరకు రైతుకు పెట్టుబడుల నుంచి వెసులుబాటు లభిస్తుంది. ఈ విధానాన్ని వివిధ దేశాలు సహా దేశంలో కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. అయితే మన రాష్ట్రంలో తొలిసారిగా ఈ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగు సాధ్యమవుతుంది. తొలి దశలో 50వేల ఎకరాల ఉద్యాన పంటల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ముందుగా రైతులకు ఈ విధానంపై అవగాహన కల్పించనున్నారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునే ఈ విధానం గురించి వివరిస్తారు. 15.25 కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టులో 5.55 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం, యుపీఎల్ కంపెనీ 8.33 కోట్లు, రైతులు 1.37 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తారు. ఈ విధానం వల్ల రైతులకు సాగు ఖర్చులు తగ్గి, మేలైన దిగుబడులు వస్తాయి. ఇప్పటికే ఈ విధానం వల్ల రైతులు లబ్ధి పొందడం చాలాచోట్ల నిరూపితమైన నేపథ్యంలో రాష్ట్ర రైతులకు వరంగా మారుతుందని ఆశిస్తున్నారు.

# ఖరీఫ్ వైపు రైతుల అడుగులు

గుంటూరు, జూన్ 21, (న్యూస్ పల్స్)గుంటూరు జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అన్నదాతలు సాగువైపు మళ్లుతున్నారు. నిన్నమొన్నటి వరకు వేసవిలో విశ్రాంతి తీసుకున్న రైతులు సకాలంలో చెదురు మదురు వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. దుక్కులు దున్ని, విత్తనాలు విత్తేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. కృష్ణా, పశ్చిమ డెల్టాల్లో నారుమడులు పోసేందుకు సిద్ధమవగా గుంటూరు, నరసరావుపేట, గురజాల డివిజన్లలో మెట్ట ప్రాంతాల్లో పత్తి, మినుము, పెసర వంటి పంటలు వేసేందుకు సంసిద్ధులయ్యారు. ప్రధానంగా రెండు రోజుల క్రితం పట్టిసం ఎత్తిపోతల నుండి గోదావరి జలాలను కృష్ణాకు మళ్లించడం డెల్టా రైతాంగంలో ఆశలు రేపింది. గత ఏడాది కంటే మూడు రోజుల ముందుగానే గోదావరి జలాలు కృష్ణాకు వదలడంతో ఈ ఖరీఫ్‌లో కూడా సకాలంలో నాట్లు పడనున్నాయి. జిల్లావ్యాప్తంగా ఖరీఫ్‌లో 5,35,214 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణం ఉండగా, గత ఏడాది 5,38,748 హెక్టార్లలో రైతులు వివిధ పంటలను సాగుచేశారు. ఇందులో కృష్ణాపశ్చిమ డెల్టా కింద 2 లక్షల హెక్టార్లకు పైగా వరిసాగు చేశారు. ఈ ఏడాది కూడా పట్టిసీమ నుండి నీరు విడుదల చేయడంతో అదేస్థాయిలో సాగు అవుతుందన్నది అధికారుల అంచనా. ఇలా ఉండగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడికాల్వ కింద పల్నాడు ప్రాంతంలో దాదాపు 90 వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. అయితే గడిచిన నాలుగు సంవత్సరాలుగా సరిపడా సాగునీరు అందకపోవడంతో ఆరుతడి పంటలు, వర్షాధార పంటలు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే సాగర్ డ్యామ్‌లో నీటిమట్టం డెడ్ స్టోరేజ్‌కు చేరుకోవడం, ఇప్పటివరకు ఎగువ ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసిన దాఖలాలు లేకపోవడంతో రైతాంగం ఆశలు వదులుకునే పరిస్థితి నెలకొంది.

# వైసీపీ వైపు ఫరూక్ చూపు

కర్నూలు, జూన్ 21, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో మైనారిటీ నేతల కొరత ఏర్పడింది. చంద్రబాబు నిర్ణయాలతో మైనారిటీ నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పదవి ఇచ్చినప్పటికీ, మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత మైనారిటీ నేతలు పూర్తిగా దూరమయ్యారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఎన్ఎండీ ఫరూక్ గతకొంత కాలంగా మౌనంగా ఉంటున్నారు. చంద్రబాబు బీజేపీ వైపు మొగ్గు చూపుతుండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీ లో మైనారిటీ నేతల వాయిస్ కొరవడింది. ఈ నేపథ్యంలో ఎన్ఎండీ ఫరూక్ కు చంద్రబాబు ఫోన్ చేసి క్లాస్ పీకినట్లు తెలిసింది. ఎన్ఎండీ ఫరూక్ నంద్యాలకు చెందిన సీనియర్ నేత. అనేకసార్లు మంత్రి పదవి దక్కించుకున్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన నాటి నుంచి ఎన్ఎండీ ఫరూక్ టీడీపీలోనే ఉన్నారు. రాయలసీమలో మైనారిటీ నేతగా ఎన్ఎండీ ఫరూక్ కు గుర్తింపు ఉంది. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఎన్ఎండీ ఫరూక్ కు టిక్కెట్ ఇవ్వలేదు. అక్కడ శిల్పా మోహన్ రెడ్డికి ఇవ్వాల్సి రావడంతో ఫరూక్ ను పక్కన పెట్టారు. అయితే శిల్పా ఓటమి పాలు కావడం, భూమా నాగిరెడ్డి గెలిచి పార్టీలోకి రావడం జరిగిపోయాయి. ఒక దశలో ఎన్ఎండీ ఫరూక్ టీడీపీని వీడతారన్న వార్తలు కూడా వచ్చాయి. భూమా నాగిరెడ్డి మరణంతో నంద్యాల ఉప ఎన్నిక వచ్చింది. దీంతో అప్పుడు ఎన్ఎండీ ఫరూక్ దశ మారింది. వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి శాసనమండలి ఛైర్మన ను చేశారు చంద్రబాబు. ఆ తర్వాత మంత్రివర్గంలో ముస్లిం సామాజికవర్గానికి చెందిన వారు ఎవరూ లేకపోవడంతో ఫరూక్ ను మంత్రిని కూడా చేశారు. మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మైనారిటీ, వైద్య ఆరోగ్య శాఖను కూడా చంద్రబాబు కట్టబెట్టారు. అయితే కీలక సమయంలో ఎన్ఎండీ ఫరూక్ వంటి నేతలు మౌనంగా ఉండటం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. దీనిపై ఇటీవల పార్టీలోని సీనియర్ మైనారిటీ నేతలతో చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిసింది. మైనారిటీ ఓట్లను ఈసారి ఎలాగైనా దక్కించుకోవాలన్న చంద్రబాబు ఆలోచనకు సీనియర్ నేతలు సహకరించడం లేదంటున్నారు.

# భీమిలికి లోకేష్ ?

విశాఖపట్టణం, జూన్ 21, (న్యూస్ పల్స్)నారా లోకేష్ రాజకీయాల్లోకి దొడ్డి దారిన వచ్చారు. ఇది ఆయన ఎదుర్కొనే ప్రధాన విమర్శ. ఎమ్మెల్సీగా ఎన్నికై మంత్రి పదవి చేపట్టారు. ఇక 2019 ఎన్నికల్లో పోటీ చేసినా ఆయన ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. అప్పట్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నారాయణ ఎమ్మెల్సీ పదవులున్నా వాటికి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా



పోటీ చేశారు. కానీ నారా లోకేష్ మాత్రం ఎమ్మెల్సీ పదవికి పోటీ చేయకుండానే ఎన్నికల్లో పోటీ చేశారుఇక మంగళగిరి నుంచి పోటీ చేసిన నారా లోకేష్ దారుణంగా ఓటమి పాలయ్యారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్ నేతగా ఉన్న నారా లోకేష్ మొన్నటి ఎన్నికలలో ఓటమి పాలు కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. మంగళగిరి లో సామాజిక పరిస్థితులు తనకు అనుకూలించలేదని నారా లోకేష్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. మంగళగిరిలో మరోసారి పోట ?చేసినా విజయం కోసం టెన్షన్ పడాల్సిందేనన్న ఆలోచనలో నారా లోకేష్ ఉన్నారు. అందుకోసమే ఆయన ఈసారి నియోజకవర్గం మార్చాలని భావిస్తున్నారు. ఇందుకోసం రెండు నియోజకవర్గాలను ఆయన ఎంపిక చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒక పెనమలూరు నియోజకవర్గం కాగా, మరొకటి భీమిలి నియోజకవర్గం. గత ఎన్నికల్లోనే నారా లోకేష్ భీమిలీ నుంచి పోటీ చేయాలని భావించారు. అయితే చివరి నిమిషంలో అక్కడ సబ్బం హరికి టిక్కెట్ ఇవ్వాల్సి వచ్చింది. సబ్బం హరి ఇటీవల మరణించడంతో భీమిలి నియోజకవర్గం ఖాళీ అయింది. దీంతో భీమిలీ అయితే సేఫ్ అని నారా లోకేష్ భావిస్తున్నారట. అందుకోసమే నారా లోకేష్ ఇటీవల తరచూ విశాఖ జిల్లా పర్యటనలు చేస్తున్నారంటున్నారు. దీంతో పాటు పెనమలూరు నియోజకవర్గం కూడా టీడీపీకి బలమైనదే. నియోజకవర్గంలో అత్యధిక సార్లు టీడీపీ గెలవడంతో ఇక్కడ సామాజికవర్గం కోణంలో చూసినా సేఫ్ నియోజకవర్గంగా నారా లోకేష్ భావిస్తున్నారు. అందుకే లోకేష్ మంగళగిరిని దూరం పెట్టారని చెబుతున్నారు. నారా లోకేష్ ఈసారి బేస్ ఉన్న నియోజకవర్గం నుంచే పోటీ చేయాలని డిసైడ్ అయ్యారు.

# పెన్నమ్మ నదిలో శివాలయం

నెల్లూరు, జూన్ 21, (న్యూస్ పల్స్)పెన్నానది తీరాన ఇసుక మేటలో పూడిపోయిన శివాలయం తవ్వకాల్లో బయటపడింది. ఈ సంఘటన చేజర్ల మండలంలోని పెరుమాళ్లపాడు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని పెన్నా తీరాన నాగేశ్వరాలయం ఉండేది. ఇక్కడ విగ్రహాన్ని పరశురాముడు ప్రతిష్టించారని చెబుతుంటారు. 200 సంవత్సరాల క్రితం ఆలయాన్ని నిర్మించారని చెబుతున్నారు. నిత్యం పూజలు జరుగుతుండేవి. మహా శివరాత్రి, నాగుల పంచమి పర్వదినాల్లో ఉత్సవాలు, విశేష పూజలు నిర్వహించేవారని తమ పూర్వీకులు తెలిపినట్లు వృద్ధులు వెల్లడించారు. 70 ఏళ్ల క్రితం పెన్నానదికి వరదలు ఉధృతంగా రాగా ఇసుకమేటల కారణంగా క్రమేపీ ఆలయం భూమిలో పూడిపోయింది. ఇసుక కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామాన్ని నదికి రెండు కిలోమీటర్ల దూరంలో నిర్మించుకున్నారు. కాలక్రమేణా ఆలయం పూర్తిగా పూడుకుపోయి ఆనవాళ్లే కనిపించలేదు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న స్థానిక యువకులు లాక్‌డౌన్ నేపథ్యంలో స్వగ్రామానికి వచ్చారు. ఇటీవల ఓ రోజు రచ్చబండపై కూర్చొని పిచ్చాపాటి మాట్లాడుకుంటూ ఉండగా వృద్ధులు ఆలయం గురించి చెప్పారు. నూతనంగా అనుమతులు లభించిన ఇసుక రీచ్‌కు సమీపంలో ఆలయం ఉండొచ్చని చెప్పగా యువకులు రీచ్ కాంట్రాక్టర్ శ్రీనివాసచౌదరి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జేసీబీ, హిటాచీ యంత్రాలను ఇచ్చి సహకరించారు. దీంతో మంగళవారం ఉదయం యువకుల నేతృత్వంలో తవ్వకాలు మొదలుపెట్టారు. ఆలయం ఆనవాళ్లు బయటపడ్డాయి. శిఖరం, గర్భగుడి, ముఖ మండపాలు వెలుగులోకి వచ్చాయి. శిఖరంపై చెక్కిన అందమైన దేవతామూర్తుల ప్రతిమలు కొంతమేర దెబ్బతిన్నాయి. శివాలయం బయట పడడంతో గ్రామస్తులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని కొబ్బరికాయలు కొట్టారు. పురావస్తు శాఖ అనుమతులు తీసుకుని దాతల సహకారంతో ఆలయాన్ని పునః నిర్మించేందుకు ప్రయత్నాలు చేయనున్నట్లు తెలిపారు.

# మంత్రి వర్సెస్ ఎంపీ

ఒంగోలు, జూన్ 21, (న్యూస్ పల్స్)ఒకే విషయం.. వైసీపీకి చెందిన ఇద్దరు కీలక నేతల మధ్య ఆధిపత్య పోరుకు తెరదీసిందా? నిన్న మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న ఒంగోలు పాలిటిక్స్ ఒక్కసారిగా రేజ్ అవుతున్నాయా? నేతల దూకుడుతో ప్రభుత్వ పరువు పోతోందా? ఇప్పటి వరకు సర్కారు తీసుకున్న చర్యలన్నీ నీళ్లపాలవుతున్నాయా? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. విషయంలోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా ఒంగోలు ఎమ్మెల్యే, కమ్ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి మధ్య రాజకీయంగా విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. వాస్తవానికి మాగుంట శ్రీనివాసుల రెడ్డిని వైసీపీలో ఎదగకుండా బాలినేని శ్రీనివాసరెడ్డిని అడ్డుకున్నారనే వాదన కూడా గత కొంతకాలంగా వినిపించింది. ఇక, తాను ఎంపీ అయినప్పటికీ.. ఏమీ చేయలేక పోతున్నానని.. కొన్నాళ్లుగా మాగుంట శ్రీనివాసుల రెడ్డి కూడా మౌనంగా ఉన్నారు. ఇక, జిల్లా వ్యాప్తంగా ఏం చేయాలన్నా.. మంత్రి బాలినేనే అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనే వాతావరణమే ఉంది. గత ఐదేళ్లు కూడా మాగుంట శ్రీనివాసుల రెడ్డి అధికార పార్టీ అయిన టీడీపీలో ఉన్నారు. టీడీపీ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఒంగోలు నియోజకవర్గంలో బాలినేని వర్గాన్ని పూర్తిగా అణగదొక్కారని బాలినేని గుర్రుగా ఉన్నారు. అంతకు ముందు వీరు కాంగ్రెస్‌లో ఎంపీ, మంత్రులుగా ఉన్నప్పటి నుంచి కూడా సఖ్యత లేదు. తర్వాత బాలినేని వైసీపీలో, మాగుంట శ్రీనివాసుల రెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నా అవే గొడవలు.. ఇప్పుడు ఇద్దరూ వైసీపీలో ఉన్నా పాత మనస్పర్థలు పోలేదు. ఇప్పుడు బాలినేని మంత్రిగా జిల్లాలో హవా చెలాయిస్తుండడంతో పాటు మాగుంట శ్రీనివాసుల రెడ్డి వర్గానికి చిన్న పదవులు కూడా రానివ్వడం లేదు. చివరకు ఆనందయ్య కరోనా నివారణ మందు సాక్షిగా ఇద్దరునేతల మధ్య ఆధిపత్య పోరు బయటపడడంతో పాటు దీనిపై వీరిద్దరు అధిష్టానంకు ఫిర్యాదు చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. జిల్లాలో సుదీర్ఘకాలంగా ఎంపీగా ఉన్న మాగుంట శ్రీనివాసుల రెడ్డికి పలు నియోజకవర్గాల్లో అనుచరగణం ఉంది. వీరికి ఏ మాత్రం ప్రయార్టీ ఉండడం లేదు. బాలినేని ఎమ్మెల్యేలకు ఎంపీ ఆదేశాలను, అనుచరులను పక్కన పెట్టాలని నేరుగానే ఆదేశాలు ఇచ్చినట్టు జిల్లాలో ప్రచారం జరుగుతోంది. దీంతో బాలినేని కన్నా సీనియర్ అయ్యి ఉండి కూడా తనకు పార్టీలో విలువ లేదని మాగుంట శ్రీనివాసుల రెడ్డి రగులుతున్నారు. ఇప్పటి వరకు సైలెంట్‌గానే తన పని తాను చేసుకుపోతూ వస్తోన్న ఆయన ఇప్పుడు బాలినేనితో సై అంటే సై అంటుండడంతో జిల్లా వైసీపీ పరువు బజారున పడుతోంది.

# ఆరోగ్య సంరక్షణకు యోగా ఎంతో అవసరం

## బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట,, జూన్ 21 నిరంతరం సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండడానికి యోగా ఎంతో దోహదపడుతుందని బీజేపీ వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జాతీయ బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కృషి వల్లనే డిసెంబర్ 21 వ తేది 2014 న 193 సభ్య దేశాలు గల ఐక్యరాజ్య సమితి జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించుటకు అంగీకారం తెలిపిందన్నారు. కరోనా మహమ్మారి వైరస్ అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతున్న సమయంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, వైరస్ బారి నుండి మనల్ని మనం రక్షించుకోవడానికి యోగా దోహదపడుతుందనే ఈ విషయాన్ని ప్రత్యక్ష అనుభవం ద్వారా చాలామంది యోగా సాధకులు తెలియజేస్తున్నారని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ కార్యక్రమంలో సముచిత సంఖ్యలో ప్రజలు పాల్గొనడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇదే రోజున హిందూ హృదయ సామ్రాట్ శివాజీ మహారాజ్ యొక్క పట్టాభిషేకం హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. యోగా శిక్షకులు సుల్తాన్ రాజు పర్యవేక్షణలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు కుసుమ ఏకాంబరం, జిల్లా కార్యదర్శి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి పిట్టల రాజు, గ్రామ ఉప సర్పంచ్ మడ్డి రాజ్ కుమార్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పోశాల సురేష్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షురాలు అంగడి రజిత, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి, మండల ఓబీసీ మోర్చ అధ్యక్షులు కత్తి వెంకన్న, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఇలసాగరం రవిందర్, గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, కారింగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవాలి

ఏలూరు జూన్ 21 పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో ఐ.ఎఫ్.టి.యు. అనుబంధ ఎ.పి. ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరోనా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కరోనా వల్ల ఉపాధి కోల్పోయిన నిర్మాణ రంగ కార్మికులకు నెలకు పది వేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు. పశ్చిమ గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఎం.పి. ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం పెదవేగి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గంగరాజు లు మాట్లాడుతూ కరోనాతో మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షలు పరిహారం చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను బేషరతుగా రద్దు చేయాలనీ, కోవిడ్ థర్డ్ వేవ్ ను దృష్టిలో ఉంచుకుని అన్ని మండల కేంద్రాలలో 50 పడకల జర్మనీ తరహా కోవిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యాక్సిన్ అందరికీ ఉచితంగా వేయాలనీ, కోవిడ్ మందుల ఉచితంగా ఇవ్వాలనీ, మందుల ఉత్పత్తుల, అమ్మకాలపైన జీఎస్టి ని రద్దు చేయాలని కోరారు. 22 డిమాండ్లతో కూడిన మెమోరాండం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వటం జరుగుతుందన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రజా, కార్మిక కర్షక, నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ రవి, పాలూరి రాట్నాలు, చిట్టూరి కొండబాబు, జక్కా రాజేష్, ఆర్, అండ్ బి రమేష్, కె అప్పారావు, జి నాగరాజు, ఆర్ బాబూలాల్, జి నాగరాజు, పి జోజి, తదితరులు పాల్గొన్నారు.

# చేతులెత్తేసిన ప్రభుత్వాలు... ప్రజల పర్సులు ఖాళీ



## ప్రజలను ఆదుకోవడంతో దారుణంగా విఫలమైన కేంద్రం

## కోవిడ్ వేళ ప్రజలకు అండగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వాలదీ అదే దారి

## కరోనా చికిత్స వ్యయంలో బీహార్ ప్రభుత్వ వాట 10 పైసలు

కోవిడ్ జూన్ 21సంక్షోభం వేళ ప్రజలకు అండగా నిలవడంతో కేంద్ర, చాలా రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయి. ప్రజారోగ్య వ్యవస్థ ద్వారా ప్రజలను ఆదుకోవడానికి చొరవ చూపించకపోవడంతో ఎక్కువ మంది ప్రైవేటు ఆస్పత్రులనే ఆశ్రయించారు. చికిత్స కోసం ఆస్తులు అమ్ముకుని ఆర్థికంగా చితికి పోయారు. అవుటాఫ్ పాకెట్ ఎక్స్‌పెన్సెస్ (జేబు ఖర్చు)కి సంబంధించిన గణాంకాలు ఇదే విషయాన్ని తెలియజేస్తున్నాయి. కరోనా కోసం చేసిన ప్రతీ రూ. 100 ఖర్చులో ప్రభుత్వ వ్యయం కేవలం రూ. 37.3లకే పరిమితం అవగా ప్రజలు వ్యక్తిగతంగా చేసిన ఖర్చు రూ. 63.7 గా నమోదైంది. రోనా సెకండ్ వేవ్ కారణంగా దేశంలో కోట్లాది మంది ప్రజలు కరోనా బారిన పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్లు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బెడ్లు లభించిన ఆక్సిజన్, రెమ్‌డెసివర్ వంటి మందులు బ్లాక్‌లో కొనుక్కుక్కోవాల్సిన దుస్థితి ఎదురైంది. ఆస్పత్రి ఖర్చుల కోసం కొందరు పొదుపు సొమ్ము వాడేస్తే, మరికొందరు అప్పులు చేశారు, ఆస్తులు అమ్ముకున్నారు. చివరకు కరోనా దెబ్బకు చాలా మంది ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. కేవలం సెకండ్‌వేవ్ కారణంగా దేశంలో 5.5 కోట్ల మంది ప్రజలు పేదలుగా మారిపోయారు. కరోనా సెకండ? వేవ్‌లో మన దేశంలో అధికారికంగా 2.87 కోట్ల కేసులు నమోదు అయ్యాయి. వీరి చికిత్స కోసం జరిగిన వ్యయంలో ప్రభుత్వ వాటా కేవలం 37.3 శాతం ఉండగా వ్యక్తిగతంగా చేసిన ఖర్చు రూ. 62.7గా నమోదు అయ్యింది. ఇదే సమయంలో అమెరికాలో 3.34 కోట్ల కేసులు రాగా అక్కడ ప్రభుత్వ వ్యయం 89.2 శాతంగా నమోదు అయ్యింది. వ్యక్తిగత ఖర్చు కేవలం 10.8 శాతమే అయ్యింది. కరోనా చికిత్సకు ప్రభుత్వ పరంగా చేసిన ఖర్చులో ఇండియా కంటే పొరుగుదేశాలపై నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్‌లు ముందున్నాయి. బంగ్లాదేశ్, మయన్మార్‌లు వెనుకబడ్డాయి. వెనుకబాటు తనానికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకునే బీహార్, కరోనా చికిత్స విషయంలోనూ అదే తీరు కనబరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో కరోనా బారిన పడ్డవారికి ప్రభుత్వం తరఫున మెరుగైన చికిత్స అందివ్వడంలో పూర్తిగా చేతులెత్తేసింది. బీహార్ గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కరోనా వ్యయం విషయంలో ప్రభుత్వ వాటా కేవలం 10 పైసలకే పరిమితమైంది. ఇక యోగా సర్కార్ తీరు ఇందుకు మినహాయింపేం కాదు, యూపీలో ప్రభుత్వ ఖర్చు రూ. 1.50కే పరిమితమైంది.

# పక్కా ఇళ్లకు శంకుస్థాపనలు

ఏలూరు జూన్ 21పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో పలు గ్రామాలైన ఆచంట, కొడమంచిలి తదితర గ్రామాల్లో జగనన్న కాలనీల్లో పక్కా ఇళ్ళు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు శంకుస్థాపనలు చేసారు. లబ్దిదారులందరూ పూజా కార్యక్రమాలు మరియు సర్వమత ప్రార్ధనలతో శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడమంచిలి గ్రామ సర్పంచి సుంకర సీతారాం మాట్లాడుతూ ఈరోజు స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటల 18 నిమిషాలకు మంచి ముహూర్తం కావడంతో చాలా మంది లబ్ధిదారులు ఎంతో ఆనందోత్సాహాలతో శంకుస్థాపనలు చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశాల మేరకు ఈ గ్రామంలో సుమారు 300 మందికి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. రెండు నెలల వ్యవధిలోనే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి మంత్రి చేతుల మీదగా ప్రారంభించి వైయస్సార్ జగనన్న కాలనీగా నామకరణం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఒక పండగ వాతావరణం నెలకొందని రంగరాజు నాయకత్వంలో పని చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని సర్పంచ్ సుంకర సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ చైర్మన్ సుంకరఇందిర ఆచంట సర్పంచి కోట సరోజిని, వెంకటేశ్వర రావు, వైట్ల కిషోర్ , మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొవిడ్ వ్యాక్సిన్ పై మోడీకి థాంక్స్ -బీజేవైఎం

ఎమ్మిగనూరు జూన్ 21, (న్యూస్ పల్స్) పట్టణంలో భారతీయ యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు ఈ వ్యాక్సిన్ వేసే ప్రతి కేంద్రం దగ్గర ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సావాది రఘునాథ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో ఏమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో ఆరు వ్యాక్సిన్ కేంద్రాల దగ్గర ఎన్టీఆర్ కాలనీ, సంజీవయ్య నగర్, ప్రభుత్వ ఆస్పిటల్, దైవందిన్నె గ్రామం, గోనెగండ్ల మండలం, నందవరం మండలలో నిర్వహించడం జరిగింది అని ఆయన అన్నారు అదే విధంగా కోవిడ్ 19 విస్తరించకుండా టీకాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వేయించుకోవాలి అని అదేవిధంగా బయటికి వెళ్లే సమయంలో తప్పనిసరిగా మాస్కులు, దరించాలని మరియు దేశం మొత్తానికి ఫ్రీ కొవిడ్ -19 వ్యాక్సిన్స్ అందిస్తున్న మన శ్రీ నరేంద్ర మోడి గారికి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్, బ నవీన్, రఘు, నరసింహులు, వీరేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారు నిజాయితీలతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలి

## - జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్

కర్నూలు జూన్ 21, (న్యూస్ పల్స్) కారుణ్య నియామకం కింద 6 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వుల పత్రాలు జిల్లా కలెక్టర్ జీ వీరపాండ్యన్ అందజేసారు.. ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారు నిజాయితీలతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ జీ వీరపాండియన్ హితవు పలికారు. జిల్లాలో కారుణ్య నియామకం కింద 6 మంది అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జీ వీరపాండియన్ సోమవారం మధ్యాహ్నం తన ఛాంబర్ లో నియామక ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. వీరిలో షోయబ్ అస్లాం హుస్సేన్, వహీద్ ఖాన్ అబ్దుల్, తరుణ్ కుమార్, జి గులాబి నలుగురికి కర్నూలు కలెక్టరేట్ లోని రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ ఆర్డర్ అందజేశారు. అలాగే పీ సందీప్ ఆదోని డివిజన్ పత్తికొండ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, ఎం దినేష్ కుమార్ ఆదోని డివిజన్ గోనెగండ్ల మండలం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి వీరపాండియన్ మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం, అవకతవకలకు తావు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పుల్లయ్య, ఏఓ జి. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులకు నిత్యావసర వస్తువులు

పిఠాపురంజూన్ 21, (న్యూస్ పల్స్) కరోనా సెకండ్ వేవ్ లో కూడా జీవనోపాధి కోల్పోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పిఠాపురానికి చెందిన పలువురు నిరుపేద పురోహితులు, అర్చకులు, బ్రాహ్మణులకు పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆజ్ఞ మేరకు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. పీఠం నూతన ఆశ్రమంలో ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్, అజీమా జహెరమ్మ సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉమర్ అలీషా సోదరులైన అహ్మద్ అలీషా, హుస్సేన్ షా హాజరై, తమ చేతులమీదుగా బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు అహ్మద్ అలీషా మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, ప్రతినిధులు శివరామకృష్ణ, షహెన్ షా, బ్రాహ్మణ సేవాపరిషత్ అధ్యక్షుడు యనమండ్ర సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉండిలో ఉప సభాపతి పర్యటన

ఉండి జూన్ 21, (న్యూస్ పల్స్) విగ్రహావిష్కరణ చేశారు పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఉండి గ్రామంలో శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి పర్యటించారు. టంగుటూరి ప్రకాశం పంతులు, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహ ఆవిష్కరణ చేశారు. స్థానికంగా ఉన్న విశ్వేశ్వర స్వామి దేవాలయం సతీసమేతంగా సందర్శించారు . రఘుపతి మాట్లాడుతూ ఈ విగ్రహ ఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. రు కొన్ని రోజుల్లో స్థానిక పాఠశాలలో పింగళి వెంకయ్య విగ్రహం మరొకటి ఆవిష్కరణ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మంతెన రామరాజు ఉండి నియోజకవర్గ ఇన్చార్జి గోకరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో భక్తుల ధర్నా

శ్రీశైలం జూన్ 21, (న్యూస్ పల్స్) శ్రీశైలంలోని కళ్యాణకట్ట వద్ద భక్తులు ధర్నాకు దిగారు తలనీలాలు సమర్పించే కళ్యాణకట్టను వెంటనే తెరవాలని భక్తులు ఆందోళనకు దిగారు స్వామిఅమ్మవార్లకు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు కళ్యాణకట్ట వద్దకు చేరుకున్న భక్తులు కళ్యాణకట్ట గత 20 రోజులుగా మూసివేయటంతో మొక్కలు తీర్చుకునేందుకు ఇబ్బందులు పడ్డ భక్తులు వెంటనే కళ్యాణకట్ట తెరిపించాలని రోడ్డుమీద బైటాయించి దర్న చేశారు భక్తులు గుండ్లు గీయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని కళ్యాణకట్ట వెంటనే అధికారు తెరవాలని రోడ్డుపై బైటాయించి నినాదాలు చేశారు ఏపిలో నేటి నుంచి కరోన నిబంధనల కర్ఫ్యూ సడలింపు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలో పూర్తిగా లాక్ డౌన్ ఎత్తివేయడంతొ ఏపి తెలంగాణ నుంచి భక్తులు శ్రీశైలానికి బారీగా తరలి వచ్చారు గత నెల రోజులుగా పాతాళగంగలో పుణ్య స్నానాలను కూడ అధికారులు నిలిపివేశారు అయితే భక్తులు తలనీలాలు సమర్పించే కళ్యాణకట్టను కూడ మూసివేయడంతో భక్తులు ఆందొళనకు దిగారు

# వరల్డ్ బుక్‌లో ఆనందయ్యకు చోటు

నెల్లూరు జూన్ 21 కృష్ణపట్నం ఆనందయ్యకు తమ సంస్థ ద్వారా త్వరలో వరల్డ్‌బుక్‌లో చోటు కల్పిస్తున్నట్లు ఇంటర్నేషనల్ బ్రాహ్మిన్స్ పార్లమెంట్(ఐబీపీ) రాష్ట్ర కార్యదర్శి దినవహి వెంకటనాగరాజ ప్రసాద్ ప్రకటించారు. నెల్లూరు జిల్లా మనుబోలుకు వచ్చిన ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆయన కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా నివారణకు మందు కనిపెట్టి ఆనందయ్య చేస్తున్న సేవలను ఐబీపీ గుర్తించిందన్నారు. త్వరలోనే ఆనందయ్యకు, ఆయన్ను ప్రోత్సహించిన ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డికి లండన్ నుంచి రానున్న అవార్డులను నెల్లూరులో అందజేయనున్నట్లు తెలిపారు.

# మూడో ఫ్రంట్ అడుగులు

ముంబై, జూన్ 21,, (న్యూస్ పల్స్)జాతీయస్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఎన్‌సీపీ అధినేతశరద్ పవార్ ప్రతిపక్ష పార్టీలతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే, కాంగ్రెస్‌ను మాత్రం ఎన్‌సీపీ ఆహ్వానించకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సోమవారం మరోసారి భేటీ అయిన వెంటనే పవార్ ఈ ప్రకటన చేశారు. జూన్ 11న తొలిసారిగా పవార్‌తో ప్రశాంత్ కిశోర్ భేటీ అయిన విషయం తెలిసిందే. యూపీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల్లో కూటమి ఏర్పాటుపై చర్చించినట్లు తెలుస్తోంది.దీంతో 'మిషన్ 2024'కోసమే ఇరువురి మధ్య భేటీ జరిగినట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. వీటికి బలాన్నిచ్చేలా శరద్ పవార్‌తో పీకే రెండో సారి సమావేశమయ్యారు. తొలి భేటీలో ఇరువురూ మూడు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం గంటపాటు సమావేశం జరిగింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ లేదా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా మూడో కూటమిని ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ కూటమిలో చేరడానికి చాలా పార్టీలు తమ ఆసక్తిని తెలిపాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.బీజేపీ, దాని అజేయ ఎన్నికల వ్యూహాన్ని తిప్పికొట్టడం సాధ్యమేనని బెంగాల్‌లో ఎన్నికల మమతా బెనర్జీ గెలుపు అత్మవిశ్వాసాన్నిచ్చింది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. దాదాపు ఒంటరి పోరాటం చేసిన మమతా.. బీజేపీ ఎత్తుగడలను, ప్రయత్నాలను తిప్పికొట్టి భారీ మెజార్టీతో అధికారాన్ని నిలబెట్టుకున్నారు.బెంగాల్ విజయంతో ప్రస్తుత పరిస్థితిలో మోదీని ఎదుర్కొనే సత్తా మమతా బెనర్జీకి మాత్రమే ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మమతా కూడా 2024లో అందరం కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. అటు, శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ సైతం జాతీయస్థాయిలో ప్రతిపక్ష కూటమి ఏర్పాటు అవసరం ఉందన్నారు. ఈ అంశంపై శరద్ పవార్‌తో తాను మాట్లాడినట్టు తెలిపారు.

# మలేరియా మాసోత్సవాల ర్యాలీ

పత్తికొండ జూన్ 21 కరోనా మహమ్మారి సంపూర్ణంగా నిర్మూలించడం కోసం సర్వేలు కొనసాగుతున్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని శ్రావణి, యూనిట్ ఆఫీస్ ఆస్పరి సాయిబాబా అన్నారు. సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లో విజయవంతంగా సర్వేలు జరుగుతున్నాయని చెప్పారు. ఇంటింటికి వెళ్లి తీవ్రమైన జ్వరాలు, దగ్గు, పడిశం ఉన్నవారికి గుర్తించి కరోనా టెస్టులు చేస్తున్నామన్నారు. మండలంలో ఇప్పటివరకు 14 రౌండ్లు సర్వే చేశామని తెలిపారు. మండలంలో 7వ రౌండులో 70 మందికి కరోనా పరీక్షలు చేయగా 15 మందికి పాజిటివ్ కేసులు నమోదు చేశామని చెప్పారు. 8వ రౌండ్లో 40 మందికి పైగా చేయగా 5 మందికి పాజిటివ్ కేసులు నమోదు చేశామన్నారు. ఉపాధి కూలీలకు కూడా కరోనా టెస్టులు చేశామని చెప్పారు. మొత్తం 99 మందికి పరీక్షలు చేయడంతో 22 మందికి పాజిటివ్ కేసులు నమోదు చేశామన్నారు. వీరిలో నలుగురు మృతి చెందారని చెప్పారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా జ్వరాలు, దగ్గు, పడిశం ఉన్నవారినీ గుర్తించి పరీక్షలు నిర్వహించడం వల్ల కరోనా తగ్గుముఖం పట్టిందన్నారు. ఏప్రిల్ లో నలుగురు మే లో 400 మంది జూన్ లో 40 మంది కరోనా పాజిటివ్ కేసులు రావడం వల్ల ఎప్పటికప్పుడు వైద్యం పొందడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యాక్సిన్ డ్రైవ్ లక్ష్యాలను అధిగమించామని చెప్పారు. ఇప్పటికే 1,150 మందికి డోస్ లు టీకాలు వేయాలని లక్ష్యం ఉండగా 1170 మందికి వేశామని చెప్పారు. అందరూ మాస్కులు ధరించి, చేతులకి శానిటేషన్ వేస్తూ, భౌతిక దూరాన్ని పాటిస్తే కరోనాను పూర్తిగా నిర్మూలించగలం అని చెప్పారు.

### తాత్కాలిక ధ్యాన మందిరానికి కి భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల జూన్ 21 నంద్యాల పట్టణంలో సోమవారం నాడు శ్రీ రామకృష్ణ విద్యాలయం ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల మున్సిపాలిటీ సహకారంతో పద్మావతి నగర్ లోని మున్సిపల్ పార్కు నందు తాత్కాలిక ధ్యాన మందిరానికి భూమిపూజ నిర్వహించిన నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి. మరియు ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### మనుబోలు మండలం, రాజోలు గ్రామంలో విషాద ఘటన

**ఇద్దరు కవల పిల్లలు అనుమానాస్పద మృతి**

నెల్లూరు జూన్ 21 నెల్లూరు జిల్లా,మనుబోలు మండలం, రాజోలు పాడు గ్రామంలో విషాదం నెలకొంది. ముక్కుపచ్చలారని ఇద్దరు ఆమడ పిల్లలు అనుమానాస్పద మృతి చెందారు.ఆదివారం ఉదయం పాలు తాగిన చిన్నారులు వెంటనే మృతి చెందినట్లు తెలిసింది. ఈ విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది.చిన్నారుల తల్లిదండ్రులుమధ్య ఇటీవల వరకు వివాదాలు ఉన్నాయని, ఇటీవల ఇద్దరి మధ్య బంధువులు, పెద్దలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఆదివారం పాలు తాగిన చిన్నారులు ఒకేసారి మృతి చెందడంతో పలు అనుమానాలు కు దారితీస్తుంది.స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జాబ్ క్యాలెండర్ ను వెంటనే రద్దు చేయాలి

**వంకిరి రామచంద్రుడు డిమాండ్**

నంద్యాల జూన్ 21 నంద్యాల పట్టణంలో సోమవారం నాడు తాలుకా ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు దానిని వెంటనే రద్దు చేయాలని నంద్యాల తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు . రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను రద్దు చేసి పూర్తి స్థాయిలో ప్రభుత్వ శాఖలలో ఖాళీలతో కూడిన పోస్టుల జాబితాలోతో కలిపి కొత్త జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని కోరుతూ నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి అనంతరం తహశీల్దార్ రవి కుమార్ వినతిపత్రం అందేజెసిన ఏపీ నిరుద్యోగ జేఏసీ,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంకిరి.రామచంద్రుడు, జిల్లా సహాయ కార్యదర్శి షేక్.రియాజ్,రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు.బి.ఓబులేసు.జిల్లా అధ్యక్షుడు పూల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రంగు మీ సమస్య కాకపోతే చర్మంలో మిగిలిన సమస్యలకు పెరుగు పరిష్కారం



అందం సంరక్షణ విషయానికి వస్తే పెరుగు ఎప్పుడూ ఉత్తమమైనది. మీరు మీ ముఖానికి పెరుగును అప్లై చేసినప్పటికీ, అది చేసే మార్పులను చూసి మీరు ఆశ్చర్యపోతారు. కానీ కొన్ని ఇతర పదార్థాలతో కలిపినప్పుడు ఇది మీ చర్మంలో చాలా మార్పులను తెస్తుంది. పెరుగు సాధారణ ఆరోగ్యంతో పాటు అందం సంరక్షణ కోసం ఉపయోగిస్తారు. కానీ చాలా మందికి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలియదు.%పెరుగుతో మనం అందాన్ని సవాలు చేసే అనేక చర్మ సమస్యలను తొలగించవచ్చు. మొదటి విషయం ఏమిటంటే అది సరిగ్గా అర్థం చేసుకోవడం. పెరుగు వాడకం వల్ల మీ చర్మంపై ఎలాంటి మార్పులు వస్తాయో మనం చూడవచ్చు. ఏమిటంటే కొద్దిగా పెరుగు అందం సవాళ్లకు కారణమయ్యే అనేక సమస్యల పూర్తిగా తొలగించగలదు.యవ్వనం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరుగు మంచిదని చెప్పడంలో సందేహం లేదు. ఇది మీ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మానికి పెరుగును పూయడం వల్ల మీ చర్మ సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. ఇది మీకు సహాయపడే లాక్టిక్ ఆమ్లం మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది మీ చర్మంపై ఉన్న అన్ని మచ్చలను వదిలించుకోవడానికి మరియు ప్రకాశవంతమైన మరియు మచ్చలేని చర్మాన్ని పొందడానికి మీకు సహాయపడుతుంది. కాబట్టి, మీ చర్మ సమస్యలకు ఐదు సులభమైన మరియు సహజమైన పెరుగు ఫేస్ మాస్క్ లు ఇక్కడ ఉన్నాయి.కరోనా వల్ల జుట్టు ఎక్కువగా రాలిపోయిందా? దీన్ని నివారించడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి!కరోనా వల్ల జుట్టు ఎక్కువగా రాలిపోయిందా? దీన్ని నివారించడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి!అందం విషయానికి వస్తే ఏమి చేయాలో చాలా మందికి తెలియదు. పెరుగులో కొద్దిగా సీవీడ్ కలిపినప్పుడు మీ చర్మంపై ఇది ఎలా పనిచేస్తుందో చాలా మందికి తెలియదు. సముద్రపు పాచి మరియు పెరుగు మిశ్రమం చర్మం పొడిబారడం నుండి మరియు రంగును ప్రకాశవంతం చేయడం వరకు ఇది గొప్పది. 1 టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ సీవీడ్ పిండి, 1 టేబుల్ స్పూన్ పెరుగు వేసి ముఖానికి రాయాలి. ఈ మిశ్రమాన్ని 15-20 నిమిషాలు తర్వాత ముఖం మీద గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. 15 నిమిషాల్లో పాదాల పగుళ్ళు, చుండ్రు, డెడ్ స్కిన్ వదిలించే బ్లాక్ సాల్ట్! ఇలా చేయండి ...15 నిమిషాల్లో పాదాల పగుళ్ళు, చుండ్రు, డెడ్ స్కిన్ వదిలించే బ్లాక్ సాల్ట్! ఇలా చేయండి ...ఓట్స్ మీ ఆరోగ్యంతో పాటు అందానికి కూడా మంచివి. అందం సంరక్షణలో వోట్స్ పాత్ర చాలా గొప్పది. గొప్ప అల్పాహారం కావడంతో పాటు, ఓట్స్ మీ చర్మానికి గొప్పవి. కాబట్టి, మీకు చర్మ సమస్యలు ఉంటే, ఈ ఫేస్ మాస్క్ మీ ఉత్తమ ఎంపిక అవుతుంది. 1 స్పూన్ వోట్స్ మరియు 1 స్పూన్ తేనె వేసి ఒక స్పూన్ పెరుగు కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి ఆరనివ్వండి. ఆ తర్వాత మీరు చల్లటి నీటితో మీ ముఖాన్ని కడగవచ్చు.నిమ్మరసాన్ని నేరుగా చర్మంపై పూయడం కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. కానీ దీనికి కొద్దిగా తేనె జోడించడం వల్ల మీ చర్మానికి రకరకాల మార్పులు వస్తాయి. ఇది చర్మాన్ని ప్రకాశవంతం చేసే బ్లీచింగ్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఒక టేబుల్ స్పూన్ పెరుగులో 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపండి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాలు ఆరనివ్వండి. తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. అనేక ముఖ సమస్యలకు మనం పరిష్కారాలను కనుగొనవచ్చు.అందం సంరక్షణ పరంగా పసుపు అద్భుతమైనది. అయినప్పటికీ, పసుపు పెరుగు కలిపి ఉపయోగించినప్పుడు, ఇది చర్మ సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. మృదువైన చర్మం పొందడానికి మనం ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. ఒక టేబుల్ స్పూన్ పసుపు పొడి మరియు 2 టేబుల్ స్పూన్ల పెరుగును 2 టేబుల్ స్పూన్ల గంధపు పొడితో కలపడం ద్వారా దీనిని ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాలు ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.అందం సంరక్షణకు పండ్లు కూడా ఉత్తమమైనవి. ఇది చర్మానికి చాలా సహాయపడుతుంది. సన్నటి గీతలు మరియు ముడతల నివారణకు మనం దీనిని ఉపయోగించవచ్చు. పండు పండినప్పుడు, కొన్ని టేబుల్ స్పూన్ల పెరుగు మరియు ఒక టీస్పూన్ నిమ్మరసం కలపండి. దీన్ని ముఖం మీద పూసుకుని పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవచ్చు.

## కరోనా కలకలం.. ఫస్ట్ కేసు గుర్తింపు!


సమ్మర్ ఒలింపిక్స్ 2020(2021)లో కరోనా కలకలం మొదలైంది. వేడుకలకు ఐదు వారాల ముందే ఆటగాళ్లలో మొట్టమొదటి కేసును అధికారులు గుర్తించారు. టోక్యో గడ్డపై అడుగుపెట్టిన ఉగాండాకు చెందిన ఓ అథ్లెట్‌కు కరోనా పాజిటివ్ సోకడంతో అంతా ఉలిక్కి పడ్డారు. టోక్యో: ఒలింపిక్స్ కోసం శనివారం రాత్రి ఎనిమిది మందితో కూడిన ఉగాండా టీం టోక్యోలోని నారిటా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగింది. ఆ మరుసటి రోజు వీళ్ల ఆతిథ్య పట్టణం ఒసాకాకు వెళ్లాల్సి ఉంది. అయితే ఈలోపు ఆ బృందానికి టెస్ట్‌లు నిర్వహించగా.. ఓ ఆటగాడికి పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. దీంతో అతన్ని అటు నుంచి అటే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే ఉగాండా టీంలోని అథ్లెట్లంతా చాలా రోజుల క్రితమే కరోనా వ్యాక్సిన్ తీసుకున్నారు. బయలుదేరే ముందు చేసిన టెస్టుల్లో అందరికీ నెగెటివ్ నిర్ధారణ అయ్యింది కూడా. అయినా కూడా ఆ అథ్లెట్‌కు కరోనా ఎలా సోకిందనేది అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ఆ ఆటగాడి పేరును వెల్లడించేందుకు అధికారులు ఇష్టపడడం లేదు. ఇక జపాన్‌లో అంతర్జాతీయ ప్రయాణికులకు రెండువారాల క్వారంటైన్ అమలులో ఉన్నప్పటికీ.. ఒలింపిక్స్ ప్లేయర్స్ కోసం ఆ నిబంధనను మార్చారు. వ్యాక్సిన్ వేయించుకోకున్నా ఫర్వాలేదని పేర్కొంటూ.. బయో బబుల్స్, సోషల్ డిస్టెన్స్ పాటించడం, రోజూవారీ పరీక్షల్లో పాల్గొన్నా సరిపోతుందని పేర్కొంది. కరోనా టైంలో ఒలింపిక్స్ నిర్వాహణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. వేల మంది ఆటగాళ్ల మధ్య కరోనాను ఎలా కట్టడి చేస్తారని మండిపడుతున్నారు.

# సినిమాకు ఒకే ఒక్క రూపాయి పారితోషికం.. ఆ హీరో మీకు తెలుసా?



ఎవరు ఎన్ని మాటలు చెప్పినా.. కళామతల్లి అంటూ ఎన్ని ముచ్చట్లు చెప్పినా.. సినిమా అంటే ఫైనల్ గా బిజినెస్. కోట్లాది రూపాయల లావాదేవీల నడుమ సాగించే బడా వ్యాపారం. ఇలాంటి బిజినెస్ లో ఎవరు ఎక్కువ తీసుకుంటే.. అంత గొప్ప. వాళ్లకు అంత ఫాలోయింగ్ ఉన్నట్టు లెక్క. పురాతన కాలం నుంచీ.. ఆధునిక యుగం దాకా నడుస్తున్న ట్రెండ్ ఇదే.కానీ.. ఒక సినిమా కోసం కేవలం ఒకే ఒక్క రూపాయి తీసుకున్నాడు ఓ నటుడు. ఆయనే బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. ప్రముఖ ఉర్దూ రచయిత సాదత్ హాసన్ మాంటో బయోగ్రఫీగా వచ్చిన ccమాంటోcc చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారు నవాజుద్దీన్. ఈ చిత్రాన్ని నటి దర్శకురాలు నందితా దాస్ తెరకెక్కించారు.అయితే.. (స్క్రిప్టుకు ఎంతో గౌరవం ఇచ్చి ఈ చిత్రంలో నటించిన ప్రధాన పాత్ర దారులు ఎవ్వరూ పారితోషికం తీసుకోలేదు. వారిలో బాలీవుడ్ సీనియర్ నటులు రిషి కపూర్ రన్ వీర్ షోరే జావేద్ అక్తర్ పరేష్ రావత్ దివ్యా దత్త తదితరులు ఉన్నారు. ఈ విషయాన్ని దర్శకురాలు నందితా దాస్ స్వయంగా గతంలో వెల్లడించారు.అయితే.. ప్రధాన పాత్రధారి నవాజుద్దీన్ మాత్రం కేవలం ఒక్క రూపాయి రెమ్యునరేషన్ తీసుకున్నారు. cమాంటోc సినిమా తనకు ప్రత్యేకమైనదని చెప్పిన ఆయన.. ఇందులో తన ఆలోచనలు ఆశయాలు కూడా ఉన్నాయని చెప్పారు. అలాంటి సినిమా చేస్తూ.. డబ్బులు ఆశించడం సరికాదని భావించినట్టు చెప్పారు. అయితే.. ప్రొఫెషనల్ యాక్టర్ గా ఒక్క రూపాయి పారితోషికం మాత్రం తీసుకున్నట్టు తెలిపారు నవాజుద్దీన్.

# ఆల్ బ్లాక్ లో శ్రుతిహాసన్ స్టన్నింగ్ ఫోజ్



ఇటీవల కొంతకాలంగా గోథిక్ కల్చర్ ని పరిచయం చేసేందుకు ఎంతో ఉత్సాహం చూపిస్తున్న శ్రుతిహాసన్ రకరకాల మేకప్ విధానాల్ని వింతలతో కూడుకున్న ఆహార్యాన్ని చూపిస్తూ తన అభిమానుల్ని ఎంటర్ టైన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇన్ స్టా వేదికగా శ్రుతి వెరైటీ ప్రమోషన్ కి గొప్ప స్పందన వచ్చింది.ప్రియుడు శంతను హజారికా డూడుల్ ఆర్ట్ ని కూడా శ్రుతి గొప్పగా ప్రమోట్ చేస్తోంది. ఇటీవల శంతను రంగుల ప్యాలెట్ హౌస్ లో శ్రుతి ఫోజులు అభిమానుల్లో వైరల్ అయ్యాయి. తాజాగా శ్రుతి ఆల్ బ్లాక్ లుక్ ని షేర్ చేయగా అంతే స్పీడ్ గా యువతరంలో దూసుకెళుతోంది.బ్లాక్ టాప్.. బ్లాక్ థై స్లిట్ బాటమ్ లో శ్రుతి బోల్డ్ లుక్ సంథింగ్ హాట్ గా కనిపిస్తోంది. పింక్ వాల్ నేపథ్యంలో సెటప్ చేసిన ఈ ఫోటోషూట్ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఆల్ బ్లాక్ లో శ్రుతి తప్ప ఇంకెవరూ ఇంతందంగా ఫోజులివ్వలేరు సుమీ అంటూ అభిమానులు వ్యాఖ్యల్ని జోడిస్తున్నారు. క్రాక్- వకీల్ సాబ్ తర్వాత ప్రస్తుతం ఈ భామ తన తమిళ చిత్రం రిలీజ్ కోసం వేచి చూస్తోంది. మరోవైపు ప్రభాస్ సరసన సలార్ లో నటించాల్సి ఉండగా షెడ్యూల్ కోసం ప్రశాంత్ నీల్ ప్రణాళికల్ని సిద్ధం చేస్తున్నారని తెలిసింది.

# వైట్ అండ్ వైట్ లో రాణీ హంసలా దిగిన మనోహరి

అందాల నోరా ఫతేహి ముంబైలో అడుగు పెట్టింది మొదలు కెరీర్ పరంగా వెనుతిరిగి చూసిందే లేదు. తనదైన ముగ్ధమనోహర రూపం డ్యాన్సింగ్



ట్యాలెంట్ తో ఈ మొరాకో బ్యూటీ యూత్ లో అసాధారణ ఫాలోయింగ్ పెంచుకుంది. ప్రస్తుతం ఉత్తరాది దక్షిణాది అనే తేడా లేకుండా భారతదేశమంతటా గొప్ప అందాల దేవతగా వెలిగిపోతోంది. ఇక బాహుబలి మనోహరిగా సౌత్ కి బాగా కనెక్టయిపోయింది.నోరా ఇప్పటికిప్పుడు సూపర్ గాళ్ గా పాన్ ఇండియన్ సినిమా చేస్తే కచ్చితంగా అది అందరి దృష్టిని ఆకర్షిస్తుందనడంలో సందేహమేం లేదు. మరో వండర్ ఉమెన్ రేంజులో పాపులారిటీ దక్కించుకునే సత్తా తనకు ఉందని విశ్వసిస్తోంది. ఆ ఒక్క ఛాన్స్ కోసం వేచి చూస్తానని ఇంతకుముందు నోరా వెల్లడించింది. స్వతహాగానే నోరా అథ్లెటిక్ లుక్.. ఫ్లెక్సిబిలిటీ ఆ స్థాయిలోనే ఎలివేట్ అవుతుంది. ఇక నోరా పబ్లిక్ అప్పియరెన్స్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనే లేదుమనోహరి ఒక్కసారి అలా వీధిలోకి వచ్చిందంటే చాలు ముంబై కెమెరా కళ్లు జూమ్ లోకి వెళతాయి. నోరాజీ నోరాజీ ప్లీజ్ ప్లీజ్ అంటూ స్టిల్ ఫోటోగ్రాఫర్లు తన వెంటే పడతారు. తాజాగా వైట్ అండ్ వైట్ లో రాణీ హంసలా అలా వీధిలో షికార్ కి వచ్చి కార్ దిగిన నోరా వెంట బతిమాలుతూ వెంబడించారు ఫోటోగ్రాఫర్స్. అలా ఆ క్షణం జిల్లనిపించే లుక్ తో ప్రత్యక్షమైంది. ఇంకా ఫోటో సెషన్ ముగియక ముందే భాయ్ అంటూ వెళ్లిపోయింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది. నోరా అద్భుతమైన క్రాప్-టాప్ డ్రెస్ లో థై స్లిట్ లుక్ తో అందరి దృష్టిని ఆకర్షించింది ఈ బ్యూటీ. ఓ ఫిలిం స్టూడియో లోపలికి వెళ్ళే ముందు ఒక్క క్షణం అలా పాజ్ ఇచ్చి పోజులిచ్చింది.దిల్బార్-ఓ సాకి సాకి- ఏక్ తోహ్ కుమ్ జిందగాని - పెపేట లాంటి చార్ట్ బస్టర్ పాటలతో ఇటీవల నోరా పాపులారిటీ అమాంతం పెరిగింది. సినీ కెరీర్ మ్యాటర్ కి వస్తే నోరా (స్ట్రీట్ డాన్సర్ 3 డి లో కనిపించింది. పాన్ ఇండియా మూవీ భుజ్: ది ప్రైడ్ ఆఫ్ ఇండియా లో కనిపించనుంది. ఈ చిత్రం ౹౹ు విడుదలకు సిద్ధంగా ఉంది.

# స్టైలిష్ సెల్ఫీ లుక్కులో మెగాబ్యూటీ..!

దక్షిణాది హాట్ బ్యూటీ లక్ష్మీరాయ్.. అంటే టాలీవుడ్ గ్లామర్ ప్రియులకు పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే ఈ భామ తెలుగులో సినిమాలతో పాటు ఐటమ్ సాంగ్స్ కూడా చేసింది. లక్ష్మీరాయ్ కేవలం తెలుగే కాదు అటు తమిళ.. హిందీ.. కన్నడ.. మలయాళంలో కూడా మూవీస్ చేసింది. కానీ గత రెండేళ్లుగా లక్ష్మి కెరీర్ పరంగా బాగా నెమ్మదించింది. మరి ఆమెనే కావాలని స్లో అయ్యిందా లేక అవకాశాలు రావట్లేదా అనేది తెలియాల్సి ఉంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ పాలసౌందర్యం కలిగిన బ్యూటీ.. ఎల్లప్పుడూ యాక్టివ్ గానే ఉంటుంది. అందుకే ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోలను ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేస్తోంది.అయితే లక్ష్మీ సినిమాలు అడపాదడపా చేసినా అందాల విందులో మాత్రం రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుంది. కెరీర్ పరంగా సంతృప్తి లేకనే లక్ష్మీరాయ్ అనే పేరును రాయ్ లక్ష్మీగా మార్చుకుంది అమ్మడు. అయినా ఎలాంటి ప్రభావం కనిపించలేదట. కానీ ఎలాంటి ఫోటోషూట్ చేసినా గ్లామర్ ఫ్యాన్స్ కోసం హాట్ ఫోటోలను ఇంస్టాలో పంచుకుంటుంది. తాజాగా అమ్మడు జిమ్ లో దిగిన సెల్ఫీ పిక్ పోస్ట్ చేసింది. ఆ ఫోటోలో వయ్యారి అల్ట్రా స్టైలిష్ లుక్కులో కనిపిస్తోంది. అలా హెయిర్ ముడివేసి అందమైన కళ్లతో ఆకర్షిస్తోంది.అయితే ఈ భామ ఫిట్నెస్ ఫ్రీక్ అనే విషయం బయటపెద్దగా తెలియదు. రెగ్యులర్ వర్కౌట్స్ తో ఒంపు సొంపులు కాపాడుకుంటూ వస్తోంది. అవసరం అయినప్పుడు సారీ టు బికినీ వరకు ఈజీగా వేసేస్తోంది. ఆ మధ్య బాలీవుడ్ ఎంట్రీ మూవీ జూలీ-2లోనే ఏకంగా బికినీ ధరించి ఘాటైన ముద్దు సన్నివేశాలలో నటించింది. సినిమా ఫ్లాప్ అవ్వడంతో ఎలాంటి లాభం లేకుండా పోయింది. అప్పటినుండి మళ్లీ బాలీవుడ్ వైపు వెళ్ళలేదు. ప్రస్తుతం సౌత్ లోనే సెటిల్ అయ్యే ప్రయత్నం చేస్తోంది. ఇప్పుడైతే లక్ష్మి చేతిలో ఝాన్సీ ఐపిఎస్.. సిండ్రెల్లా.. ఆనందభైరవి.. గ్యాంగ్ స్టర్ 21 సినిమాలున్నాయి. చూడాలి మరి త్వరలో ఏదైనా సినిమాతో ఫామ్ లోకి వస్తుందేమో!

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190